హైదరాబాద్ వార్త

నవమాసాలు నిండకుండానే..

ఇంటా.. బయట గర్భిణులపై ఒత్తిడి

పనిభారంతో సతమతం

గర్భస్థ శిశువుపై ప్రభావం

నెలలు నిండకుండానే పుడుతున్న వైనం



హైదరాబాద్, మార్చి 3 ప్రభాతవార్త: నవ మాసాలు మోయకుండానే తక్కువ బరువు, నెలలు నిండకుండా పిల్లలు పుట్టి పురిటిలో కన్నుమూస్తున్నారు. ముఖ్యంగా గర్భస్థ శిశువు ఎదుగుదలకు ఒత్తిడి కీలకంగా మారుతుంది. ఆ ఒత్తిడి అనేక రుగ్మతలకు దారితీసి బిడ్డ పుట్టకనే శాపంగా మారుతుంది. ఆఫీసు, ఇంట్లో ఒత్తిళ్ళతో సతమతమయ్యే కొందరు గర్భిణులు పుట్టబోయే బిడ్డలపై శ్రద్ధ చూపడం లేదని వైద్య నిపుణులు ఆందోళన వ్యక్తం చేస్తున్నారు. గర్భిణులకు ఒత్తిడితో పాటు మధుమేహం, బీపీ వంటి సమస్యలు తోడైతే అది మరింత ప్రమాదకరంగా మారుతుంది. వారు తీవ్రమైన ఒత్తిళ్ళకు గురైతే ప్రెగ్నెన్సీ ఇండ్యూస్డ్ హైపర్‌టెన్షన్‌కు దారి తీస్తుంది. హైపర్‌టెన్షన్ వల్ల రక్తప్రసరణలో ఆటంకాలు ఏర్పడి బిడ్డ ఎదుగుదల నిలిచిపోతుంది. కొందరికి బీపీ వల్ల ఫిట్స్ రావడం, వాంతులు కావడం వల్ల శిశువు పెరుగుదల సరిగ్గా ఉండదు.సాధారణంగా 37 వారాల తరువాత జన్మించే శిశువులను పూర్తిగా నెలలు నిండిన శిశువుగా వైద్యులు భావిస్తారు. ఎక్కువగా 37 నుండి 40 వారాలలోపు శిశువు జన్మిస్తారు. 24 నుండి 36 వారాల మధ్య జన్మించే శిశువుకు త్వరగా చికిత్స అందించి ఆరోగ్యవంతులను చేయవచ్చు.

ఇలా ఉంటే.. కొంతమంది మహిళలకు గర్భిణి సమయంలో మధుమేహం ఎక్కువగా ఉంటోంది. ప్రసవం తరువాత ఇది కనిపించదు. గర్భిణుల్లో మధుమేహం తీవ్ర స్థాయిలో ఉంటే అది బిడ్డ ఎదుగుదలపై ప్రభావం చూపుతుంది. థైరాయిడ్, హైపర్‌టెన్షన్, యూరిన్ ఇన్‌ఫెక్షన్, ఎజైనల్ ఇన్‌ఫెక్షన్ వల్ల ప్రీమెచ్యూర్ సమస్యలు వచ్చే అవకాశం ఉంటుంది. తక్కువ వయస్సు ఆలస్యంగా వివాహాలు చేసుకుంటే నెలలు పూర్తి కాకుండా తక్కువ బరువుతో పిల్లలు పుట్టే ప్రమాదం ఉంది. 20ఏళ్ళ లోపు 30 నుంచి 35 ఏళ్ళు దాటిన తరువాత పిల్లల ప్రసవం విషయంలో కాస్త ఆలోచించాలి. గర్భిణికి రక్తహీనత ఉంటే కూడా పిల్లల్లో ఎదుగుదల తగ్గిపోయే అవకాశముంది. ధూమపానం, మద్యపానం అలవాటు ఉండే మహిళలకు పట్టబోయే బిడ్డ ఎదుగుదల, బరువుపై ప్రభావం పడే అవకాశముంది. రక్తస్రావం (బ్లీడింగ్) ఎక్కువగా జరిగే గర్భిణులకు తక్కువ బరువుతో బిడ్డ పుట్టే ప్రమాదముంది. ఇన్‌ఫెక్షన్ వంటి వాటితో కూడా బిడ్డ బరువు తక్కువగా ఉండడం, నెలలు నిండకుండా పుట్టే అవకాశముంటుంది. ఆధునిక వైద్య చికిత్సలు, నైపుణ్యం గల వైద్యుత చికిత్సలతో ప్రీమెచ్యూర్ బేబీలలో 70శాతం మందిని బతికించడానికి ప్రయత్నాలు చేస్తున్నారు. వీరిలో ఎక్కువగా ఇబ్బందులు ఉంటాయి. 24 వారాల సమయంలో పుట్టిన 20 నుంచి 30 శాతం, 30 వారాల నుంచి పై బడిన వారిలో 80శాతం నుంచి 90శాతం పిల్లలను బతికించే అవకాశాలు ఉంటాయి.

ఇలా అయితే.. 34వారాలు దాటిన తరువాత జన్మించే శిశువులు 1.82 కిలోల బరువు ఉంటే ప్రమాదం ఉండదు. వారిలో శ్వాసకోశ సంబంధిత సమస్యలు, ఇతర జబ్బులు లేకపోతే ఇబ్బంది ఉండదు. 32 నుంచి 34 వారాల లోపు శిశువులు కిలో కంటే తక్కువ బరువు ఉంటే ప్రత్యేక చికిత్స అందించాలి. 28 నుంచి 32 వారాల లోపు పుట్టే పిల్లలకు నవజాత శిశువు వార్డుల్లో చికిత్స అందించాలి. 25 నుంచి 32 వారాల లోపు పుట్టిన పిల్లలకు అన్ని సదు పాయాలు ఉన్న వార్డుల్లో చేర్పించి మెరుగైన వైద్యం అందిస్తే వారి ప్రాణాలను కాపాడవచ్చు. 500 గ్రాముల తో పుట్టిన శిశువులకు చికిత్స అందిం చి వారి బరువు పెంచే ఆధునిక సదు పాయాలు ఇప్పుడు అందుబాటులో ఉన్నాయి.

ప్రీమెచ్యూర్ నివారణకు.. ప్రీమెచ్యూర్ అని తెలియగానే ప్రసవానికి ముందే గర్భిణీని ఆసుపత్రిలో చేర్పించి వైద్యుల పర్యవేక్షణలో ఉంచాలి. ముందు నుంచే మెరుగైన మెడికేషన్ చేయడం వల్ల పిల్లలకు మున్ముందు వచ్చే ఇతర ఇబ్బందులను అదిగమించవచ్చు. 26 వారాలకే ఉమ్మనీరు పోతుంటే ఆసుపత్రిలో ఆడ్మిట్ చేసి, మెరుగైన చికిత్స ద్వారా త్వరగా ప్రసవాన్ని నివారించి ప్రీమెచ్యూర్ జరగకుండా చూడొచ్చు. ప్రీమెర్యూర్ బేబీ పుట్టిన మొదటి నిమిషం నుంచి వైద్యులు చికిత్సలు అందించాలి. టెంపరేచర్, శ్వాస సమస్య, గుండె పనితీరును నిరం తరం పర్యవేక్షించాలి. ఊపిరితిత్తులు, కాలేయం, మూత్ర పిండాలు, పేగులు సున్నితంగా ఉంటాయి. మెదడు, రక్తనాళాలు సన్నగా ఉంటాయి. దీనికి తోడు పుట్టగానే పిల్లలు ఈ వాతావరణానికి అలవాటు పడలేరు. వారిలో ఊపిరితిత్తులు, గుండె తదితర అవయవాలు తయారైనప్పటికీ పనితీరు అంతగా ఉండదు. ఆఖరి వారంలోనే గర్భంలోని శిశువు అభివృద్ధి ఎక్కువగా జరుగుతుంది. 30 నుంచి 40 వారాలలో పిల్లలు ఎదుగుదల బాగా ఉంటుంది. ప్రీమెచ్యూర్ బీబే 1.5 కిలోల కంటే తక్కువ బరువు ఉన్నా, శ్వాస ఇబ్బందులు ఉన్నా ఇంక్యుబేటర్‌లో పెట్టి చికిత్స అందించాలి. కొంతమందికి వార్మర్‌లో చికిత్సలు అందించాలి. ఇన్‌ఫెక్షన్ రాకుండా యాంటిబయాటిక్, బ్లడ్ పరీక్షలు, గుండె పనితీరు, ఆక్సిజన్ సాచ్యురేషన్, మూత్ర విసర్జనను పరిశీలించాల్సి ఉంటుంది. బ్రెయిన్ స్కాన్ వంటివి చేయాల్సి ఉంటుంది. ప్రీమెచ్చూర్ బేబీకి తల్లిపాలు తప్పనిసరిగా ఇవ్వాలి. దీని వల్ల క్రమంగా బరువు పెరుగుతారు.

గ్యాస్ మంటలు

వంట గ్యాస్ సిలిండర్ ధరను రూ.50లు పెంచుతూ కేంద్ర ప్రభుత్వం తీసుకున్న నిర్ణయాన్ని వ్యతిరేకిస్తూ శుక్రవారం ఫీవర్ ఆస్పత్రి చౌరస్తాలో బిఆర్ఎస్ భారీ ఎత్తున ఆందోళన కార్యక్రమం నిర్వహించింది

గ్యాస్ ధరల పెంపుపై ఫీవర్ ఆస్పత్రి చౌరస్తాలో నిరసనలు ❑ మోడి ప్రభుత్వాన్ని గద్దె దించాలి : మంత్రి తలసాని

పెంచిన గ్యాస్ ధరలకు నిరసనగా జెబిఎస్ వద్ద ఆందోళన చేస్తున్న బిఆర్ఎస్ నేతలు

ఫీవర్ ఆస్పత్రి చౌరస్తాలో గ్యాస్ ధరలకు నిరసన వ్యక్తం చేస్తున్న ఎమ్మెల్యే కాలేరు వెంకటేష్

హైదరాబాద్, మార్చి 3 ప్రభాతవార్త : వంట గ్యాస్ సిలిండర్ ధరను రూ.50లు పెంచుతూ కేంద్ర ప్రభుత్వం తీసుకున్న నిర్ణయాన్ని వ్యతిరేకిస్తూ శుక్రవారం ఫీవర్ ఆస్పత్రి చౌరస్తాలో బిఆర్ఎస్ భారీ ఎత్తున ఆందోళన కార్యక్రమం నిర్వహించింది. దేశ ప్రజలను పీడిం చే పార్టీగా బిజెపిని అభివర్ణించారు. 'బిజెపి హటావో.. దేశ్‌కో బచావో' అనే నినాదాలు చేశారు.మోదీ అధికారంలోకి వచ్చిన దగ్గర్నుంచి విపరీతంగా వంటగ్యాస్ ధరలు పెంచి..పూర్వం నాటి కట్టెల పొయ్యికి తీసుకెళ్తుండటాన్ని నిరసి స్తూ నిరసన వ్యక్తం చేశారు.ఈ సందర్భంగా ధర్నా శిబిరం నుద్దేశించి అంబర్‌పేట ఎమ్మెల్యే కాలేరు వెంకటేష్ మాట్లాడుతూ గృహ అవసరాలకు వినియోగించే వంట గ్యాస్‌పై 50 రూపాయలు, డొమెస్టిక్ గ్యాస్‌పై రూ.350లు చొప్పున పెంచి ప్రజలపై పెను భారం మోపిందని విమర్శించారు. గ్యాస్ ధరతో పాటు ఇటీవల పెరుగుతున్న పెట్రోల్, డీజిల్ ధరలతో నిత్యావసరల వస్తువుల ప్రభావంచూపుతుందని పేర్కొన్నా రు. అంబానీ, ఆదానీలకు దోచిపెట్టేందుకు వీటి ధరలు పెంచారని అగ్రహం వ్యక్తం చేశారు. 2014లో బిజెపి కేంద్రంలో అధికారంలోకి రాకముందు రూ. 410.50లు ఉండతా, మోడీ ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన 8 సంవత్సరాలలో రూ.745లు పెంచిందని, ప్రస్తుతం వంట గ్యాస్ ధర రూ.1155లకు పెరిగిందని, పేద మధ్య తరగతి ప్రజలకు ఇది మోయలేని భారంగా ఆయన పేర్కొన్నారు. ధరలను అదుపు చేయడంలో విఫలమైన మోదీ వెంటనే గద్దె దిగాలని డిమాండ్ చేశారు. 2024లో కేంద్రంలో బిజెపి ప్రభుత్వం పతనం ఖాయమని హెచ్చరించారు. పెంచిన గ్యాస్ ధరలకు మోదీ ప్రభుత్వంలో కేబినెట్ మంత్రిగా వ్యవహరిస్తున్న కిషన్‌రెడ్డి కూడా బాధ్య త వహించాలని ఆయన డిమాండ్ చేశారు. ఈ కార్యక్ర మంలో అంబర్‌పేట కార్పొరేటర్ విజయ్ కుమార్‌గౌడ్, జిహెచ్ఎంసి మాజీ ఫ్లోర్‌లీడర్ దిడ్డి రాం బాబు పార్టీ నాయకులు డాక్టర్ ఓంప్రకాష్ యాదవ్, ఎర్రబోలు నర్సింహారెడ్డి తదితరులు పాల్గొన్నారు.

కంటోన్మెంట్.. ప్రజా వ్యతిరేక విధానాలకు పాల్పడుతున్న కేంద్రంలో బిజెపి ప్రభుత్వాన్ని గద్దె దించే వరకు పోరాడాలని రాష్ట్ర పశు సంవర్ధక, పాడి పరిశ్రమలు, సినిమాటోగ్రాఫీ శాఖల మంత్రి తలసాని శ్రీనివాస్ యాదవ్ పిలుపు నిచ్చారు. వంట గ్యాస్ ధరలను పెంపును నిరసిస్తూ బిఆర్ఎస్ పార్టీ పిలుపు మేరకు సికింద్రాబాద్ జెబిఎస్ వద్ద నిర్వహించిన ధర్నా కార్యక్ర మానికి ఆయన ముఖ్య అతిథిగా హాజరై ప్రసంగించారు. గృహ అవసరాలకు వినియోగించే గ్యాస్‌పై 50 రూపాయలు, కమర్షియల్ గ్యాస్‌పై 350 రూపాయలు పెంచి ప్రజలపై పెను భారం మోపిందన్నారు. గ్యాస్ ధరలను పెంచడంతో నిత్యవసర వస్తువులు, ఇతర వస్తు వులపై కూడా ప్రభావం పడుతుందన్నారు. అంబానీ, ఆదా నీ ప్రైవేట్ పెట్టుబడి దారులకు దేశాన్ని తాకట్టు పెట్టే విధంగా బిజెపి ప్రయత్నిస్తుందన్నారు. బిజెపి ప్రభుత్వంపై ప్రజలు పూర్తిగా విసిగెత్తిపోయారన్నారు. ఈ కార్యక్రమంలో ఎమ్మెల్యే సాయన్న కూతుర్లు లాస్య నందిత, నివేదిత, టీ.ఎస్. మెడికల్ చైర్మన్ డాక్టర్ ఎర్రోళ్ల శ్రీనివాస్, బేవరేజెస్ కార్పొరేషన్ చైర్మన్ గజ్జెల నాగేశ్, బోయిన్‌పల్లి మార్కెట్ చైర్మన్ హారిక ఆనంద్ గౌడ్, మాజీ చైర్మన్ టీ.ఎన్.శ్రీని వాస్, కంటోన్మెంట్ బోర్డు మాజీ ఉపాధ్యక్షుడు జక్కుల మహేశ్వర్ రెడ్డి, జయప్రకాశ్, మాజీ బోర్డు సభ్యులు పాండు యాదవ్, లోకనాధం, ప్రభాకర్, నళిని కిరణ్, శ్యామ్, బిఆర్ఎస్ నాయకులు పెద్దాల నర్సింహ్మ నాగినేని సరిత, పనస సంతోష్, సదానంద్ గౌడ్, సంతోష్ యాదవ్, షర్వీన్, కిరణ్ కుమార్, పెంట శ్రీహరి, బత్తుల నారాయణ, రేపాల వెంకటేశ్వర్లు, ముప్పిడి మధుకర్, నర్సింహ్మ ముదిరాజ్ తదితరులు పాల్గొన్నారు.

ఉద్యోగ విరమణ తర్వాత కలిసి ఉండే ఆలోచన మంచిది

ట్రాన్స్‌కో, జెన్‌కో సిఎండీ ప్రభాకర్‌రావు

భూమిపూజలో పాల్గొన్న సిఎండీ ప్రభాకర్‌రావు, జెఎండీ శ్రీనివాస్‌రావు, శివాజీ, అంజయ్య తదితరులు

హైదరాబాద్, మార్చి 3,ప్రభాతవార్త: విధి నిర్వాహణ సమయంలోనే కాకుండా ఉద్యోగ విరమణ తర్వాత కూడా అందరూ కలిసి ఉండేలా ఒకేచోట గృహనిర్మాణం చేయాలనుకునే ఆలోచన మంచి నిర్ణయమని ట్రాన్స్‌కో,జెన్‌కో సిఎండీ ప్రభాకర్‌రావు అన్నారు. తెలంగాణ ఎలక్ట్రిసిటీ ఇంజనీర్స్ మ్యాచ్‌వెల్ ఎయిడెడ్ కోఆపరేటివ్ సొసైటీ ఆధ్వర్యంలో కందుకూరు మండలం నేదునూరు గ్రామంలో ఏర్పాటు చేయనున్న గృహసముదాయానికి శుక్రవారం భూమిపూజ నిర్వహించారు. ఈకార్యక్రమానికి ముఖ్యఅతిథిగా సిఎండీ ప్రభాకర్‌రావు, జెఎండీ శ్రీనివాస్‌రావు, డైరెక్టర్లు సూర్యప్రకాశ్, రాధాకృష్ణలతో కలిసి పూజా కార్యక్రమంలో పాల్గొని శంకుస్థాపన చేశారు. ఈసందర్భంగా ఇలాంటి మంచి ఆలోచన చేసిన సొసైటీ అధ్యక్షులు ఎన్.శివాజీ, ప్రధాన కార్యదర్శి రామేశ్వరయ్య శెట్టిలను ప్రత్యేకంగా అభినందించారు. విద్యుత్ సంస్థల్లో పనిచేస్తున్న సమయంలో అంతా ఒకే కుటుంబంగా ఉంటున్న ఉద్యోగులు ఉద్యోగ విరమణ తర్వాత కూడా అందరూ ఒకే చోట ఉండాలనుకోవడం వారి మధ్య సోదరభావం పెపొందుతుందన్నారు. త్వరలో ఆప్రాంతాన్ని పచ్చటిచెట్లు,అందమైన రోడ్లతో అందరిదృష్టి ఆకర్షించేలా చేయాలని సూచించారు. ఈకార్యక్రమంలో ఎస్ఈలు గోపయ్య, రమేష్, డిఈలు రాజారాంరెడ్డి, నర్సింహానమ రెడ్డి, లక్ష్మీనారాయణ, బ్రహ్మం, సంపత్‌రావు ఏఏవోఏటీ అధ్యక్షులు అశోక్, ప్రధాన కార్యదరినశ అంజయ్య, పరమేష్,అనిల్ పాల్గొన్నారు.

మచ్చబొల్లారం మార్కెట్‌లో చెత్త డంపింగ్

ఇబ్బందులులో వ్యాపారస్తులు

అల్వాల్, మార్చి 3 ప్రభాతవార్త: మచ్చబొల్లారం మార్కెట్ పరిసర ప్రాంతాలు చెత్త మయంగా మారుతున్నాయి. వివిధ ప్రాంతాలులో సేకరించిన వ్యర్థాలను దుకాణాలకు సమీపంలలో డంప్ చేస్తుండడంతో వ్యాపారస్తులు ఇబ్బందులు పడుతున్నారు. దుకాణాలు తెరుచుకోక ముందే చెత్తను ఇక్కడ వేస్తున్నారు. గత్యంతరం లేని పరిస్థితిలో దుర్వాసన నడుమ వ్యాపారం చేసు కోవాల్సి వస్తోందని దుకాణదారులు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. మార్కెట్‌ను చెత్త డంపింగ్‌కు వాడుకుంటున్నారని తెలిపారు. రిక్షాలు ద్వారా సేకరించిన వ్యర్థాలు మార్కెట్ సమీపంలో వేసి అక్కడి నుంచి లారీలు ద్వారా తరలిస్తున్నారని వివరించారు. ఇప్ప టికైనా అధికారులు చర్యలు తీసుకోవాలని వారు డిమాండ్ చేస్తున్నారు.

జింఖానా గ్రౌండ్‌లో బిజెపి నిర్వహించిన ఖోఖో పోటీల్లో విజేతలుగా నిలిచిన వెస్ట్ మారేడ్‌పల్లి జూనియర్ కళాశాల విద్యార్థులకు నగదు బహుమతులను ప్రధానం చేస్తున్న కేంద్ర మంత్రి కిషన్ రెడ్డి, చిత్రంలో మోండా కార్పొరేటర్ కొంతం దీపిక తదితరులు

గ్యాస్ ధర పెరుగుదలపై బిఆర్ఎస్ పోరుబాట

నిరసన కార్యక్రమంలో పాల్గొన్న బిఆర్ఎస్ పార్టీ శ్రేణులు

కెపిహెచ్‌బి కాలనీ, మార్చి 3, ప్రభాతవార్త : సామాన్యుడిపై అధిక భారం వేస్తూ, హద్దుపద్దు లేకుండా కేంద్రప్రభుత్వం పెంచుతున్న గ్యాస్ ధరలకు వ్యతిరేఖంగా బిఆర్ఎస్ పార్టీ వర్కింగ్ ప్రెసిడెంట్ కెటిఆర్ పిలుపు మేరకు వివేకానందనగర్ డివిజన్ పరిధిలో రిక్షాపుల్లర్స్ కాలనీ నుండి ర్యాలీగా వెంకటేశ్వరనగర్ 34 బ్లాక్ మెయిన్ రోడ్డులో శుక్రవారం పెద్ద ఎత్తున నిరసన కార్యక్రమం నిర్వహించారు. ఎంపి గడ్డం రంజిత్‌రెడ్డి, శాసన సభ్యులు అరెకపూడి గాంధీ, డివిజన్ మాజీ కార్పోరేటర్ మాధవరం రంగారావు, బిఆర్ఎస్ సీనియర్ నాయకులు గొట్టిముక్కల పెద్ద భాస్కర్‌రావు, నాయినేని చంద్రకాంత్‌రావు, బిఆర్ఎస్ పార్టీ శ్రేణులు, మహిళలు పాల్గొని రోడ్డుపై వంటావార్పు నిర్వహించారు. ఎంపీ రంజిత్‌రెడ్డి, ప్రభుత్వవిప్ గాంధీలు మాట్లాడుతూ మోడీ హయాంలో గ్యాస్ ధర 400 రూపాయలు నుండి 1150 రూపాయల వరకు పెంచారని దీనివల్ల సామాన్య మధ్య తరగతి కుటుంబాలకి గ్యాస్ సిలిండర్లు పక్కనపెట్టి కట్టెలపొయ్యి మీద వంట చేసుకోవాల్సి వస్తుందని ఆందోళన వ్యక్తం చేశారు.

కుడా స్టేడియంలో ప్రారంభమైన కొత్వాల్ కేసరి కుస్తీ పోటీలు

కార్యక్రమంలో పాల్గొన్న నగర పోలీస్ జాయింట్ కమిషనర్ (ఎస్‌బి) విశ్వ ప్రసాద్.దక్షిణ మండలం డిసిపి సాయి చైతన్య,పలువురు పోలీస్ అధికారులు

చార్మినార్,మార్చి 3 ప్రభాతవార్త : హైదరాబాద్ పోలీస్ కమిషనరేట్ ఆధ్వర్యంలో పాతబస్తీ కుడా స్టేడియంలో శుక్రవారం సాయంత్రం కొత్వాల్ కేసరి కుస్తీ చాంపియన్ షిప్ (2023) పోటీలు ప్రారంభం అయ్యాయి. ఈ సందర్భంగా నగర పోలీస్ జాయింట్ కమిషనర్ (ఎస్‌బి) విశ్వ ప్రసాద్ మాట్లాడుతూ మొదటి సారిగా తెలంగాణలో పోలీస్ శాఖ ఆధ్వర్యంలో కుస్తీ పోటీలు జరుగుతున్నాయని తెలిపారు.దక్షిణ మండలం డిసిపి సాయి చైతన్య మాట్లాడుతూ పోటీలలో గెలు పొందిన విజేతలకు నగదుతో పాటు మెరిట్ సర్టిఫికెట్,మెడల్స్‌ను అందజేయనున్నామని తెలియజేశారు.ఈ కార్యక్రమంలో నగర అదనపు సిపి) ట్రాఫిక్) సుధీర్‌బాబు,డిఐజి రమేష్‌రెడ్డి, జాయింట్ సిపి)సిఐఆర్) ఎం.శ్రీనివాస్,డిసిపి క్రైమ్ సబరీస్,దక్షిణ తూర్పు మండలం డిసిపి రూపేష్,దక్షిణ పశ్చిమ మండలం డిసిపి కిరణ్ కారే,నగర ట్రాఫిక్ డిసిపి-2 అశోక్,దక్షిణ మండలం ట్రాణిక్ ఎసిపి శ్రీనివాస్‌రావుతో పాటు పలువురు పోలీస్ అధికారులు పాల్గొన్నారు.ఈ నెల 5వ తేదీన వరకు కుడా స్టేడియంలో కొత్వాల్ కేసరి పోటీలు జరగనున్నాయి.

అంగన్‌వాడీల వేతనాలు పెంచాలి

సైఫాబాద్, మార్చి 3 ప్రభాతవార్త: అంగన్‌వాడీలను ప్రభుత్వ ఉద్యోగులుగా గుర్తించాలని, కనీస వేతనం 26 వేలు చెల్లించాలని, అధికారుల వేధింపులు అరికట్టాలని డిమాండ్ చేస్తూ ఆనేక మంది అంగన్‌వాడీ ఉద్యోగులు శుక్రవారం ట్యాంక్‌బండ్ వద్దగల డా.బి.ఆర్.అంబేద్కర్ విగ్రహానికి వినతి పత్రాన్ని సమర్పించారు. ఈ నెల 1, 2, 3 తేదీలలో ఉద్యోగుల రాష్ట్ర వ్యాప్త సమ్మెలో భాగంగా నేడు అంగన్‌వాడీలు ఈ వినతి పత్రం కార్యక్రమాన్ని చేపట్టారు. తెలంగాణ అంగన్‌వాడీ టీచర్స్ అండ్ హెల్పర్స్ యూనియన్ (సిఐటియు) నగర కమిటీ ఆధ్వర్యంలో ఈ ఆందోళన కార్యక్రమం జరిగింది. ఈ సందర్భంగా సిఐటియు నగర కార్యదర్శి వెంకటేష్ మాట్లాడుతూ రాష్ట్రంలో రోజురోజుకు అంగన్‌వాడీల సమస్యలు పెరిగిపోతున్నాయని వీటిని పరిష్కారించకుండా కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు సమస్యలు పరిష్కారించకుండా నిమ్మకు నీరెత్తినట్లుగా వ్యవహరిస్తునా ్నయని ఆరోపించారు. నూతన విద్యా విధానం ద్వారా ఐసిడిఎ నిర్వీర్యం చేసి పేద ప్రజలతోపాటు అంగన్‌వాడీ ఉద్యోగుల ఉపాధికి నష్టం కలిగించే చర్యలకు కేంద్రం పాల్పడుతున్నదని విమర్శించారు. ఇలాంటి దుర్మార్గమైన చర్యలను రాష్ట్ర ప్రభుత్వం వ్యతిరేకంచకపోవడం దారుణమన్నారు. తమ డిమాండ్లను ప్రభుత్వం తక్షణమే అమలు చేయాలని లేని పక్షంలోరాష్ట్ర వ్యాప్తంగా ఆందోళనలను ఉధృతం చేస్తామని హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో నాయకులు మహేందర్, ఈశ్వరీ, ప్రతిభ తదితరులు పాల్గొన్నారు.

వైభవంగా నాగబింబ యంత్ర స్థాపనోత్సవం

బండ్లగూడ కార్పోరేషన్ పోచమ్మ ఆలయంలో జరిగిన శ్రీసుబ్రహ్మణ్య నాగబింబ యంత్ర స్థాపనలో పాల్గొన్న మేయర్ మహేందర్‌గౌడ్

నార్సింగి, మార్చి 3 ప్రభాతవార్త : బండ్లగూడ జాగీర్ కార్పోరేషన్‌లోని శ్రీ పోచమ్మతల్లి దేవస్థానంలో శుక్రవారం వేద పండితుల మంత్రోచ్చరణలు, మంగళ వాయిద్యాల మధ్య శ్రీ సుబ్రహ్మణ్య నాగ బింబ యంత్ర స్థాపనోత్సవం వైభవంగా జరిగింది. వందలాది మంది భక్తజనుల జయ జయ ధ్వనుల మధ్య సాంప్రదాయ బద్ధంగా ఈ వేడుకలు జరిగాయి. ఈ వేడుకల్లో మేయర్ బుర్ర మహేందర్‌గౌడ్, స్థానిక కార్పోరేటర్ క్యాతం పద్మావతి పాపయ్య యాదవ్‌లు ముఖ్య అతిథులుగా హాజరై ప్రత్యేక పూజలు నిర్వహించారు. అనంతరం వారు మాట్లాడుతూ కొలిచిన వారికి కొంగు బంగారంగా నిలుస్తున్న పోచమ్మ తల్లి వేడుకులలో ఏటేటా భక్తజనులు పెరుగుతండడం సంతోషంగా ఉందన్నారు. ఈనెల ఒకటో తేదీ నుంచి అమ్మవారి ఆలయంలో ప్రత్యేక పూజలు కొనసాగుతూనే ఉన్నాయన్నారు. శుక్రవారం నాగబింబ యంత్ర స్థాపనం, బలిహరణము, నేత్ర పూర్ణాహుతి, మహా ఆశీర్వాదము, అన్నదాన కార్యక్రమాలు కన్నుల పండువగా, భక్తజన సందడి మధ్య జరిగాయని వివరించారు. నేటి యువత ఆధ్యాత్మిక అంశాలకు అధిక ప్రాధాన్య తనిస్తుండడం ఆనందాన్ని కలిగిస్తుందన్నారు. తల్లిదండ్రులు నిత్యం ఆలయాలను దర్శించుకోవాలని, తమ బిడ్డలను వెంట తీసుకెళ్లి దినచర్యలో భాగం చేయాలని సూచించారు. మన సంస్కృతిని మనం పాటించడం గర్వంగా భావించాలన్నారు. ఈ కార్యక్రమంలో వందలాది మంది భక్తజనాలు, వివిధ కాలనీల ప్రతినిధులు పాల్గొని అమ్మవారి కరుణా కటాక్షాలకు పాత్రులయ్యారు.

ప్రతిభా సాహితీ కృషీవలుడు 'కళాప్రపూర్ణ' మధునాపంతుల

'కళాప్రపూర్ణ' మధునాపంతులు సత్యనారాయణ శాస్త్రి చిత్రపటానికి నివాళులు అర్పించిన దృశ్యం

చిక్కడపల్లి, మార్చి 3 ప్రభాతవార్త: చతుర కవితా నిర్మాణంతో, సముచిత విమర్శతో రచనలు చేసిన ప్రతిభా సాహితీకృషీవలుడు 'కళాప్రపూర్ణ' మధునాపంతులు సత్యనారాయణ శాస్త్రి తెలంగాణ సమాచార హక్కుచట్టం చీఫ్ కమీషనర్ బుద్దా మురళీ అన్నారు. శుక్రవారం త్యాగరాయ గానసభలో ప్రముఖ రచయిత మధునాపంతుల సత్యనారాయణ శాస్త్రి జయంతి కార్యక్రమం గానసభ అధ్యక్షుడు కళావిఎస్.జనార్దనమూర్తి అధ్యక్షతన జరిగింది. ఈ సందర్భంగా జరిగిన కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా బుద్దా మురళీ హాజరై ఆయనచిత్రపటా నికి పూల మాలలు వేసి ఘనంగానివాళులు అర్పించారు. ఈ కార్యక్రమంలో మధునాపంతులు సత్యనారాయణ శాస్త్రి కుమారుడు మధునాపంతులు మూర్తి, పాత్రికేయులు జయసూర్య, ఇంటర్నేషనల్ ఆర్యవైశ్య ఫెడరేషన్ సీనియర్ వైస్‌ప్రెసిడెంట్ పిఎస్ఆర్.మూర్తి, ప్రముఖ సంఘసేవకులు పబ్బతి వెంకటరవికుమార్ తదితరులు పాల్గొన్నారు. ఈ సందర్భంగా బుద్దా మురళీ మాట్లాడుతూ పద్య రచరనలో అందేవేసిన చేయి అని, ఆంధ్రరాజుల కవుల చరిత్రను, ఆంధ్ర పురాణంగా భద్రపరచిన కవితాధురీణుడు అని అన్నారు. ఆయన రాసిన 'ఆంధ్ర రచయితలు' తెలుగు సాహితీవేత్తల కరదీపిక అని, అదొక సాహితీ విజ్ఞాన సర్వస్వం అని అన్నారు. గానసభ ఎందరో మహానుభావుల పేరుతో నిర్వహిస్తున్న జయంతి కార్యక్రమాలు ఎంతో విశిష్టమైనవని, ,మరుగునపడిపోయిన ఎందరో ప్రముఖులు, చారిత్రక మహనీయుల జీవితాలను వివిధ రంగాల ప్రముఖులు చేయించిన ప్రసంగాలను గ్రంథరూపంలో తీసుకురావాలని అన్నారు.

దేశ సంపద సృష్టించేది కార్మికులే

విశ్రాంత హైకోర్టు న్యాయమూర్తి జస్టిస్ చంద్రకుమార్

చిక్కడపల్లి, మార్చి 3 ప్రభాతవార్త: కార్మికులు దేశ సంపద సృష్టించే వారని, కార్మికవర్గ సమస్యలపై ప్రభుత్వాలు స్పందించడంలో పూర్తిగా విఫలమయ్యాయని, కార్మికుల సాధికారత సాధించాలంటే వారికీ ఖచ్చితంగా రాజ్యాధి కారం అవసరమని హైకోర్టు న్యాయమూర్తి జస్టిస్ బి.చంద్రకుమార్ పేర్కొన్నారు. కార్మికులు, రైతులు లేకుంటే ప్రపంచమే లేదని, కార్మికులు తమ శ్రమతో అభివృద్ధి సాధిస్తే, రైతులు తమ శ్రమతో ప్రపంచానికి ఆహారాన్ని అందిస్తున్నారని అన్నారు. శుక్రవారం బాగ్‌లింగంపల్లి సుందరయ్య విజ్ఞానకేంద్రంలో వర్కర్స్ పార్టీ ఆఫ్ ఇండియా ఆవిర్భావ మహాసభ పార్టీ ముఖ్య నిర్వాహకులు రాయబండి పాండురంగాచారి, మేకల శ్యామ్‌సుందర్ అధ్యక్షతన జరిగింది. మహాసభకు జస్టిస్ చంద్రకుమార్ ముఖ్య అతిథిగా, ప్రొఫెసర్ కాశీం, రాజ్యాంగ పరిరక్షణ వవేదిక కన్వీనర్ వేల్పూల కామే శ్వరరావు గౌరవ అతిథులుగా హాజరై ప్రసంగించారు. జస్టిస్ చంద్రకుమార్ మాట్లాడుతూ పార్టీ పతాకాన్ని ఆవిష్కరించి ప్రసంగించారు.

నవీన్ మిట్టల్‌ను కలిసిన కళాశాల సంఘం

రెవెన్యూ ముఖ్య కార్యదర్శి నవీన్ మిట్టల్‌ను కలిసిన ప్రైవేట్ కళాశాల సంఘం ప్రతినిధులు

చార్మినార్, మార్చి 3 ప్రభాతవార్త : రాష్ట్ర రెవెన్యూ ముఖ్య కార్యదర్శి, రాష్ట్ర ఇంటర్మీడియట్ బోర్డు సెక్రటరీ నవీన్ మిట్టల్‌ను శుక్ర వారం తెలంగాణ ప్రైవేట్ జూని యర్ కళాశాలల సంఘం ప్రతి నిధులు కలిశారు.కళాశాలల అనుబంధ గుర్తింపును (మూడు, ఐదు సంవత్సరాలుకు) 22-23,23-24 విద్యా సంవత్సరాలకు గాను ప్రబోజిల్స్‌ను ఆమోదించినందుకు సంఘం అధ్యక్షులు గౌరీ సతీష్ ఆధ్యర్యంలో సంఘం ప్రతి నిధులు

ఖైరతాబాద్‌లో డ్రైనేజీ సమస్య పరిష్కారం: పి.విజయారెడ్డి

ఖైరతాబాద్, మార్చి 3 ప్రభాతవార్త: కొంతకాలంగా ఖైరతాబాద్‌లోని లైబ్రరీ సమీపాన డ్రైనేజీల సమస్య ఉన్నందున చిన్నపాటి వర్షం కురిసినా మోకాలులోతు వరకు వర్షంనీరు, వీటికి తోడు డ్రైనేజీ నీరు రెండూ ఏకమై రాకపోకలకు ఇటు వాహనదారులకు అటు పాదచారులకు తీవ్ర ఇబ్బందులు కలుగజేస్తున్నాయని పలు మార్లు కొందరు కార్పొరేటర్ అయిన పి.విజయారెడ్డి దృష్టికి తీసుకువెళ్లారు. స్పందించిన ఆమె స్వయంగా పలుమార్లు పరిశీలించి నేరుగా సంస్థ ఎండికి, పలువురి అధికారుల దృష్టికి తీసుకువెళ్లింది. డ్రైనేజీ తీవ్రతను గుర్తించి వారు శివారేజీ లైన్ వేయాలని నిర్ణయించారు. డ్రైనేజీ నీరు, వర్షం నీరు సాఫీగా వెళ్లాలని, స్థానికంగా ఇటు ప్రజలకు రాకపోకలు సాగించే వారికి ఎలాంటి ఇబ్బందులు ఏర్పడకుండా చూడాలని విజయారెడ్డి వాటర్ వర్క్స్ అధికారులకు సూచించారు. ఎంతోకాలంగా డ్రైనేజీ నీరు, వర్షం నీరు ఇక్కడ నిలువ ఉంటుందని వాటి పరిష్కార మార్గానికి స్వయంగా కార్పొరేటర్ పి.విజయారెడ్డి ఈ సమస్యకు పరిష్కార మార్గం చూపించినట్లయిందని కొందరు పెద్దలు, పలువురు వ్యాపార వర్గాల వారు, పాదచారులు, వాహనదారులు ఆమెను అభినందిస్తున్నారు. ఇటీవల సమస్య పట్ల కొందరు ప్రజాప్రతినిధులు, మాజీలు కూడా ఇక్కడి సమస్య పట్ల పరిశీలించడం జరిగిందని ఏది ఏమైనా పరిష్కార మార్గం లభించి దాదాపు పూర్తిస్థాయి వరకు వచ్చినట్లయిందని వారంటున్నారు. చకాచక వాటి అభివృద్ధి పనులు సైతం ఒక కొలిక్కి వచ్చినట్లయిందంటున్నారు.

అధిక ధరల నియంత్రణ కాంగ్రెస్‌తోనే సాధ్యం

నేషనల్ యూత్ కాంగ్రెస్ ప్రధాన కార్యదర్శి ఎం.అనిల్‌కుమార్ యాదవ్

హాథ్ సే హాథ్ జోడో యాత్రలో అనిల్ కుమార్ యాదవ్

ధర్నాచౌక్, మార్చి 3, ప్రభాతవార్త: బీజేపీ పాలనలో అడ్డూ అదుపూ లేకుండా పెరిగిపోతున్న నిత్యావసర వస్తువుల ధరలు నియంత్రించాలంటే కాంగ్రెస్ పార్టీకే సాధ్యమవుతుందని నేషనల్ యూత్ కాంగ్రెస్ ప్రధాన కార్యదర్శి ఎం.అనిల్ కుమార్ యాదవ్ అన్నారు. శుక్రవారం హాథ్ సే హాథ్ జోడో యాత్రలో భాగంగా ఆయన దోమలగూడలో ఇంటింటికి తిరుగుతూ బీజేపీ, బీఆర్ఎస్ వైఫల్యాలను ఎండగట్టారు. బీజేపీ, బీఆర్ఎస్ పాలనలో కేవలం కార్పోరేట్‌లు, బడా వ్యాపారులు మాత్రమే లబ్ధి పొందారు తప్ప సామాన్య ప్రజలకు ఒరిగిందేమీ లేదని ఆరోపించారు. రోజు రోజుకు గ్యాస్, పెట్రోల్ ధరలు పెరిగిపోతున్నాయని, ఇదే విధంగా పెరుగుతూ ఉంటే గ్యాస్ సిలెండర్ రెండు వేలు అయినా ఆశ్చర్యపోనవసరం లేదన్నారు. కాంగ్రెస్ అధికారంలోకి వస్తే గ్యాస్ సిలెండర్ 500 రూపాయలకే అందిస్తామని అన్నారు. ఈ కార్యక్రమంలో మాజీ కార్పోరేటర్‌లు ఆర్.కల్పనా యాదవ్, వాజిద్ హుస్సేన్, స్థానిక కాంగ్రెస్ నాయకులు వి.డి.కృష్ణ, శ్రీరాములు, కేశవ్, బాబూరావ్, పుస్తకాల కవిత, మహేష్, రమేష్ యాదవ్, భాస్కర్, పాశం అనిల్‌యాదవ్, అభిషేక్, మురళి మోజెస్, సత్యనారాయణ, మేడి సురేష్, మధు, ప్రసాద్ తదితరులు పాల్గొన్నారు.

విద్యార్థినులు సామాజిక సేవా దృక్పదాన్ని పెంపొందించుకోవాలి

బేగంపేట మార్చి 3,ప్రభాతవార్త : విద్యార్థినులు సామాజిక సేవా దృక్పదాన్ని అలవర్చుకోవాలని,తద్వారా వారికి ఒక వయస్సు నుంచే సమాజ సేవలో పాల్గొనే అవకాశాన్ని పొందుతారని వక్తలు పేర్కొన్నారు. శుక్రవారం బేగంపేట ప్రభుత్వ మహిళా డిగ్రీ కళాశాల ఎన్ఎస్ఎస్ విభాగం ఒక రోజు శిక్షణా శిబిరం సోషల్ ఇంటర్ ప్రెన్యూషిప్ కార్యక్రమాన్ని నిర్వహించారు.ఈ కార్యక్రమానికి కళాశాల వైస్ ప్రిన్సిపాల్ డా.వసుధ అధ్యక్షత వహించారు.ముఖ్య అతిధిగా శరత్ చంద్ర నవీన్ కుమార్ హాజరయ్యారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఎన్ఎస్ఎస్విభాగం విధ్యార్థులు ఒక క్రమశిక్షణతో పాటు ప్రకృతి పరిరక్షణకు వారి సమాలోచనలతో చేసి సమసమాజాభివృద్ధికి కృషి చేయాలని సూచించారు. అలాగే విధ్యార్థులు కళాశాలలో విధ్యను అభ్యసించే సమయంలో అవకాశాలను అందిపుచ్చుకోవాలన్నారు. ఈ కార్యక్రమంలో ఎన్ఎస్ఎస్ ఛైర్ పర్సన్ డా.పద్మావతి, డా.వెంకటేశ్వర్లు, ఉమామహేశ్వరి, ప్రసన్న, డా.మాధురి 100మంది వాలెంటీర్లు పాల్గొన్నారు.

600 మంది విద్యార్థులకు కంటి పరీక్షలు.. బేగంపేట ప్రభుత్వ మహిళా డిగ్రీ కళాశాలలో శుక్రవారం భాగ్యలక్ష్మిహెల్త్‌క్లబ్, ఎన్ఎస్ఎస్ విభాగం ఆధ్వర్యంలో కళాశాలలోని విధ్యార్థినులకు (కంటివెలుగు) కింద కంటి పరీక్షలు నిర్వహించారు.ఉచితంగా మందులు, రీడింగ్ గ్లాసులను అందజేసారు.ఈ సందర్భంగా డాక్టర్ శాలినీ, ఇషాక్‌లు విధ్యార్థులకు కంటి పరీక్షలు నిర్వహించారు. ఈకార్యక్రమంలో కళాశాల ప్రిన్సిపాల్ కె.పద్మావతి,డా.పి.ఎస్.రజనీ,డా.కె.వెంకటేశ్వర్లు, ఉమామహేశ్వరి, మధుకర్‌రావు, మాధురి, ప్రసన్న, ఎన్ఎస్ఎస్ వాలెంటీర్లు,క్లబ్ మెంబర్లు పాల్గొన్నారు.

ముదిరాజ్‌ల సమస్యల పరిష్కారం కోసం అన్ని సంఘాలు
మహా కూటమిగా ఏర్పడాలి : పుట్టి యాదగిరి ముదిరాజ్ పిలుపు

సమావేశంలో పాల్గొన్న పుట్టి యాదగిరిముదిరాజ్

సైఫాబాద్, మార్చి 3 ప్రభాతవార్త: రాష్ట్రంలో 14 శాతం ఉన్న ముదిరాజ్ కులస్తులు ఎదుర్కొంటున్న సమస్యలను ప్రభుత్వం తక్షణమే పరిష్కారించాలని తెలంగాణ ముదిరాజ్ సంక్షేమ సంఘం రాష్ట్ర అధ్యక్షుడు పుట్టి యాదగిరిముదిరాజ్, కోరుట్ల శ్రీపెద్దమ్మ తల్లి ముదిరాజ్ సంఘం అధ్యక్షుడు ఎడ్ల రమేష్ ముదిరాజ్ డిమాండ్ చేశారు. రాష్ట్రంలోని ముదిరాజ్ సంఘాలన్ని మహాకూటమిగా ఏర్పడాలని, సంఘటితమై సమస్యల సాధన కోసం ఐక్యంగా ఉద్యమించాల్సిన సమయం ఆసన్నమైందని వారు పిలుపునిచ్చారు. శుక్రవారం సంఘం రాష్ట్ర కార్యాలయంలో జరిగిన రాష్ట్ర కార్యవర్గ సమావేశంలో వారు మాట్లాడారు. ముదిరాజ్ కులస్తులు విద్యా, ఉద్యోగ, రాజకీయ, ఆర్థిక రంగాలలో ఎంతో వెనుకబడి ఉన్నారని వీరి సమగ్రాభివృద్ధి కోసం తక్షణమే బిసి డి జాబితా నుంచి ఎ జాబితాలోకి మార్చాలని, ఇందుకోసం వెంటనే రాష్ట్ర ప్రభుత్వం ఆర్డినెన్స్‌ను జారీ చేయాలని డిమాండ్ చేశారు.సంఘం సలహాదారు దాననేని శ్రీనివాస్‌ముదిరాజ్ మాట్లాడుతూ తెలంగాణ రాష్ట్రం వస్తే తమకు ఉద్యోగాలు వస్తాయని ఎదురు చూసిన నిరుద్యోగ యువతకు నిరాశే మిగిలిందని ఆరోపించారు.ఈ సమావేశంలో సంఘం నాయకులు తూర్పు రాంచందర్‌ముదిరాజ్, చింతల నవీన్‌ముదిరాజ్ తదితరులు పాల్గొన్నారు.

సిఎం సహాయ నిధి పేదలకు వరంగా మారింది : ఎమ్మెల్యే

సీఎం సహాయ నిధి చెక్కును లబ్దిదారులకు అందజేస్తున్న రాజేంద్రనగర్ ఎమ్మెల్యే ప్రకాశ్‌గౌడ్

నార్సింగి, మార్చి 3 ప్రభాతవార్త : సీఎం సహాయ నిధి పతకం నిరుపేదలకు వరంగా మారిందని రాజేంద్రనగర్ ఎమ్మెల్యే ప్రకాశ్‌గౌడ్ పేర్కొన్నారు. శుక్రవారం మణికొండ మున్సిపాలిటీ ల్యాంకోహిల్స్ శివపురి కాలనీకి చెందిన మల్లిఖార్జున్‌కు రూ.60.వేల సీఎం సహాయ నిధి చెక్కును ఎమ్మెల్యే చేతుల మీదుగా లబ్దిదారుడికి అందించారు. ఈ సందర్భంగా ప్రకాశ్‌గౌడ్ మాట్లాడుతూ తెలంగాణ స్వరాష్ట్రంలో పేదలందరికి కార్పోరేట్ వైద్యం అందేలా సీఎం సహాయ నిధి డబ్బులు ఉపయోగపడుతున్నాయన్నారు. సమైక్య రాష్ట్రంలో ఏడాదికి ఐదారు మందికి మాత్రమే సీఎం సహాయ నిధి డబ్బులు వచ్చేవని, ఇప్పుడు వందల సంఖ్యలో సీఎం సహాయ నిధి కింద పేదలకు అందిస్తుండడం ఆనందంగా ఉందన్నారు. పెద్ద జబ్బులు వచ్చిన పేదలు పెద్ద ఆసుపత్రులలో వైద్యం పొందేందుకు కూడా సీఎం సహాయ నిధి నుంచి అత్యవసరంగా డబ్బులు ఇప్పిస్తున్నామన్నారు. పేదలను ఆదుకోవడంలో తెలంగాణ సర్కారు ముందుందని ఎమ్మెల్యే ప్రకాశ్‌గౌడ్ తెలిపారు. ఈ చెక్కును అందుకున్న మల్లిఖార్జున్ ఆనందం వ్యక్తం చేశారు. ఈ కార్యక్రమంలో గండిపేట్ మండల బిఆర్ఎస్ అధ్యక్షులు రామేశ్వరం నర్సిహ్మ, మణికొండ బిఆర్ఎస్ అధ్యక్షులు బుద్దోలు శ్రీరాములు, కౌన్సిలర్ వసంత్ చౌహాన్, నాయకులు రాఘవేందర్, ఏర్పుల కుమార్, శ్రవణ్ తదితరులు పాల్గొన్నారు.

5న చేనేతల ఆత్మీయ సమ్మేళనం

ఆల్ ఇండియా వీవర్స్ ఫెడరేషన్

హైదరాబాద్,మార్చి 3,ప్రభాతవార్త: తెలంగాణ రాష్ట్రంలోని చేనేత సంఘాలను ఐక్యం చేసి ఆకుటుంబాలు ఎదుర్కొంటున్న సమస్యలు వాటి పరిష్కార మార్గాలపై సమగ్రంగా చర్చించేందుకు ఈనెల 5న వనస్థలిపురంలోని కర్నాటి గార్డెన్స్‌లో చేనేతల ఆత్మీయ సమ్మేళనం నిర్వహిస్తున్నట్లు ఆల్ ఇండియా వీవర్స్ ఫెడరేషన్ జాతీయ అధ్యక్షులు ఆనంద్ ప్రసాద్ తెలిపారు. ఈమేరకు శుక్రవారం సోమాజిగూడ ప్రెస్‌క్లబ్‌లో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో సమ్మేళనానికి సంబంధించిన బ్రోచర్‌ను తెలంగాణ రాష్ట్ర అధ్యక్షుడు రాపోలు జగన్ ,నాయకులు వెంకటే శ్వర్‌రావు,వేముల బాలరాజు ,మహిళా నాయకురాలు సబితలతో కలిసి ఆవిష్కరించారు. ఈసందర్భంగా వారు మాట్లాడుతూ మానవాళిక నాగరికతను నేర్పిన చేనేత కుటుంబాలు ప్రస్తుతం ఆర్థికంగా, సామాజికంగా, రాజకీయంగా తీవ్ర వెనకబాటును అనుభవిస్తున్నాయని ఆవేదన వ్యక్తం చేశారు. ఈసమావేశానికి వివిధ పార్టీల నేత లు, ఉద్యోగులు, చేనేత కుటుంబాలు హాజరవుతాయని చెప్పారు.

చెత్తకుప్పను తొలగించి ఆట స్థలంగా మార్చిన జంపన

కంటోన్మెంట్, మార్చి 3 ప్రభాతవార్త: కంటోన్మెంట్ 3వ వార్డులోని ఈద్గా అంబేద్కర్ నగర్ కమ్యూనిటీ హాల్ వద్ద నిరుపయోగకరంగా ఉన్న స్థలం అసాంఘీక శక్తులకు, మందు బాబులకు నిలయంగా ఉండేది. స్థానికుల విజ్ఞప్తి మేరకు కంటోన్మెంట్ మాజీ ఉపాధ్యక్షుడు జంపనప్రతాప్ ప్రత్యేక చొరవ తీసుకొని ఆ స్థలాన్ని తన సొంత నిధులతో క్రీడా మైదానంగా మార్చి సర్వాగ సుందరంగా తీర్చిదిద్దారు. దీంతో స్థానికులు, క్రీడాకారులు జంపనప్రతాప్‌కు అభినందనలు తెలియజేశారు. ప్రస్తుతం ఆ స్థలంలో స్థానిక క్రీడాకారులు షెటిల్ బ్యాడ్మింటన్, కబడ్డీ, వాలీబాల్ కోర్టులుగా మార్చుకొని పలు క్రీడల్లో ప్రతిభకనబరుస్తున్నారు.

సీఎం సహాయ నిధి పేద ప్రజలకు వరం: ఎమ్మెల్సీ ప్రభాకర్‌రావు

సీఎం సహాయ నిధి చెక్కును అందిస్తున్న ప్రభాకర్‌రావు

మెహిదీపట్నం, మార్చి 3, ప్రభాతవార్త : సీఎం సహాయ నిధి పేదలకు ప్రజలకు వరంలా మారిందని ప్రభుత్వ విప్, ఎమ్మెల్సీ ఎం.ఎస్.ప్రభాకర్‌రావు అన్నారు. గుడిమల్కాపూర్ డివిజన్ మహావీర్ యదవ్ నగర్‌కు చెందిన వరుస భారతికి రూ.24 వేల సీఎం సహాయ నిధి చెక్కు మంజూరు కావడంతో శుక్రవారం ఎమ్మెల్సీ ప్రభాకర్‌రావు ఆమెకు అందజేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ప్రజల క్షేమమే ప్రభుత్వము యొక్క ముఖ్య ఆశయమన్నారు. పేద వర్గాల ప్రజలకు ఆపద సమయంలో సీఎం సహాయ నిధి ఎంతగానో ఉపయోగపడుతుందన్నారు. ముఖ్యమంత్రి కేసీఆర్ బడుగు, బలహీన వర్గాల అభివృద్ధి కోసం అనేక సంక్షేమ పథకాలను ప్రవేశపెడుతున్నారని, అర్హులైన ప్రతి ఒక్కరు సంక్షేమ పథకాలను సద్వినియోగం చేసుకోవాలని కోరారు. ఆయన వెంట బిఆర్ఎస్ నాయకులు వరుస తిరుమలేష్ ఉన్నారు.

గ్యాస్ ధర పెంచి ప్రజల నడ్డి విరిచారు

ఎంచిన గ్యాస్ ధరలు తగ్గించాలంటూ బేగంపేట లో ఆందోళన నిర్వహిస్తున్న బిఆర్ఎస్ శ్రేణులు

బేగంపేట మార్చి 3,ప్రభాతవార్త : గ్యాస్ సిలెండర్ల ధరలు పెంచిన కేంద్ర ప్రభుత్వం సామాన్య ప్రజల నడ్డి విరిచిందని, బేగంపేట కార్పో రేటర్ టి.మహేశ్వరి ఆరోపించారు.కేంద్ర ప్రభుత్వం గ్యాస్ సిలెండర్ల ధరలు పెంచడంపై శుక్రవారం బేగంపేట ఎన్‌టీఆర్ చౌరస్తాలో బీఆర్ఎస్ నేతల ఆధ్వర్యంలో ఆందోళన కార్యక్రమం నిర్వహించారు. కట్టెల పొయ్యిపై వంట చేసి నిరసన తెలియజేసారు.ఈ సంద ర్భంగా కేంద్ర ప్రభుత్వానికి వ్యతిరేకంగా వారు నినాదాలు చేసారు. కేంద్రంలో మోదీ ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన నాటి నుంచి ఒకవైపు గ్యాస్,మరో వైపు పెట్రోలు,డీజిల్ ధరలు పెరుగుతూనే ఉన్నాయన్నారు. పెట్రో, డీజిల్, గ్యాస్ ధరలను నియంత్రిం చడంలో కేంద్ర ప్రభుత్వం ఘోరంగా వైఫల్యం చెందిందని ఆరోపించారు. ఈ కార్యక్రమంలో చెక్కల కాంచనమాల ముదిరాజ్,నరేందర్,యాదగిరి గౌడ్, సి.సత్యనారాయణ, శేఖర్ ముదిరాజ్, శ్రీనివాస్‌గౌడ్, సామాల పాండు, ఎండి అక్బర్, పేపర్ శ్రీను పాల్గొన్నారు.

గెలుపొందిన ప్రొఫెసర్లకు ఘన సన్మానం



ఎన్నికల్లో గెలుపొందిన ప్రొఫెసర్లు

తార్నాక, మార్చి 3 ప్రభాతవార్త: ఉస్మానియా యూనివర్సిటీ గెజిటెడ్ ఆఫీసర్స్ కోపరేటీవ్ క్రెడిట్ సొసైటీ లిమిటెడ్ (ఒ.యూ జిఓసిసి లిమిడెట్)కు సంభందించి జరిగిన ఎన్నికల్లో గెలిచిన ప్రొఫెసర్లను సహచర ఆఫీసర్లు, విధ్యార్థులు ఘనంగ సన్మానించారు. ఆఫీస్ బేరర్స్ ఎన్నికల్లో అధ్యక్షులుగా ప్రొ. మంగు నాయక్, హానరనీ సెక్రటరీగా డా. చలమల్ల వెంకటేశ్వర్లు ఘనవిజయం సాధించారు. వైస్ ప్రసిడెంట్‌గా ప్రొ.కె.శైలజ, జాయింట్ సెక్రటరీగా ఎం.శ్రీనివాస్ ఎన్నికయ్యారు. అదేవిదంగా ఎంసీ మెంబర్లుగా ప్రొ.జి. ప్రభాకర్ రావు, డా. జి.ఉపేందర్, ప్రొ.ఏ.వి రాజశేఖర్, డా. సంధ్యారాణి, ప్రొ సునీల్‌కుమార్ ఎన్నుకున్నారు.

వైభవంగా శ్యామ్ బాబా నిశాన్ యాత్ర

యాత్రలో పాల్గొన్న సీనియర్ బిజెపి నాయకులు చేతన్ సూరి

చార్మినార్,మార్చి 3 ప్రభాతవార్త : శ్రీ భాగ్యనగర్ శ్యామ్ సమితి బేలా ఆధ్వర్యంలో శు క్రవారం పాతబస్తీలో అత్యంత వైభవంగా శ్రీ శ్యామ్ బాబా నిశాన్ యాత్ర జరిగింది. చందూలాల్ బేలాలోని శ్రీ లక్ష్మీనారాయణ మందిరం నుంచి ప్రారంభమైన యాత్ర శాలిబండ,చార్మినార్, మదీనా, అఫ్జల్‌గంజ్,చాదర్‌ఘాట్‌ల మీదగా కాచిగూడలోని శ్రీ శ్యామ్ బాబా మందిరానికి చేరుకుంది.ఈ కార్యక్రమంలో పాల్గొన్న సీనియర్ బిజెపి నాయకులు చేతన్ సూరి మాట్లాడుతూ మన దేశ సంస్కృతి,సంప్రదాయాలు చాలా గొప్పవని తెలిపారు. ప్రజలు కలిసి మెలిసి ఎంతో ఐకమత్యంతో ఉత్సవాలను జరుపుకుంటున్నారని ఆయన తెలియజేశారు.సమితి ప్రతినిధులు శ్యామ్ లోయ,జిత్తు లడ్డు,బ్రిజ్ గోపా ల్ లడ్డా రోమిత్, జస్వాల్ మోహిత్,శ్రీ కాంత్ లడ్డా,రాజేష్ లాఠీ, అక్కన్న మాదన్న శ్రీ మహాంకాళీ మందిరం కమిటి ప్రధాన కార్యదర్శి ఎ.సతీష్,గోపాల్ యాదవ్,నంద కిశోర్‌లు పాల్గొన్నారు.

పెంచిన గ్యాస్ సిలిండర్ల ధరలను తగ్గించాలి

బోరబండ చౌరస్తాలో బిజేపి ప్రభుత్వం పెంచిన గ్యాస్ సిలిండర్ల ధరలను తగ్గించాలని నిరసన తెలియజేస్తున్న శాసన సభ్యులు మాగంటిగోపినాథ్

యూసుఫ్‌గూడ, మార్చి 3, ప్రభాత వార్త : కేంద్ర ప్రభుత్వం అధికారంలోకి వచ్చినప్ప టి నుండి పేద ప్రజల నడ్డి విరిచే లా ప్రతి నిత్య వసర సరుకులపై భారం మోపుతూ వస్తున్నారని ప్రజలే తగిన విధంగా గుణపాఠం చెబుతారని జూబ్లిహిల్స్ శాసన సభ్యులు, బిఆర్ఎస్ హైదరాబాద్ జిల్లా అధ్యక్షులు మాగంటిగోపినాథ్ అన్నారు. తెలంగాణ రాష్ట్ర మంత్రి కేటీఆర్ పిలుపు మేరకు బిజేపి ప్రభుత్వం పెంచిన గ్యాస్ సిలిండర్ల ధరలను తగ్గించాలని జూబ్లిహిల్స్ నియోజకవర్గం పరిదిలోని బోరబండ చౌరస్తాలో పెద్ద ఎత్తున మహిళలతో కాలీ సిలిండర్లతో నిరసన కార్యక్రమాన్ని నిర్వహించి కేంద్ర ప్రభుత్వం దిష్టిబొమ్మను దహనం చేశారు. ఈసందర్భంగా శాసన సభ్యులు మాగంటిగోపినాథ్ మాట్లా డుతూ మహిళ దినోత్సవం సందర్భంగా బిజేపి ప్రభుత్వం ప్రధాన మంత్రి నరేంద్ర మోదీ గ్యాస్ ధరలను పెంచి మహిళలకు కానుకగా ఇచ్చారన్నారు. మహిళల అభ్యున్నతి కోసం వారి అభివృద్ధి కోసం అనునిత్యం ఆలోచించే ఏకైకా ముఖ్యమంత్రి కేసీఆర్ అనీ అన్నారు. ఆడపడుచుల ఆగ్రహం ఎలా ఉంటుందో త్వరలోనే మోడీ చూస్తారని పేర్కొన్నారు. ఈసందర్భంగా రోడ్డుపైనే కట్టల పొయ్యితో వంటవార్పు కార్యక్రమం నిర్వహించారు. ఈకార్యక్రమంలో కార్పోరేటర్‌లు రాజ్‌కుమార్ పటేల్, సిఎన్‌రెడ్డి, డివిజన్‌ల అధ్యక్షులు కృష్ణ మోహన్, సంతోష్, మన్నూర్, నాయకులు విజయ్‌కుమార్, కోఆర్డినేటర్ సిరాజ్, విజయ్‌సింహ, జిటియస్ దేవాలయం చైర్మన్ చిన్నరమేష్, బోరబండ దేవాలయం చైర్మన్ జి.లక్ష్మణ్‌గౌడ్, శ్యామ్‌రావు, సింగారి శ్రీనివాస్, జాఫర్‌హుస్సేన్ తదితరులు పాల్గొన్నారు.

సీపీఆర్‌పై శిక్షణ

సీపీఆర్‌పై శిక్షణ ఇస్తున్న ఎస్ఎల్‌జీ ఆసుపత్రి వైద్యులు

నిజాంపేట్, మార్చి3 ప్రభాతవార్త: ఎస్ఎల్‌జీ ఆసుపత్రి ఆధ్వర్యంలో గచ్చిబౌలి స్టేడియం వద్ద సైక్లింగ్ సభ్యులకు బేసిక్ లైఫ్ సపోర్ (బీఎల్ఎస్) శిక్షణ అందించారు. ఈ సందర ్భంగా ఆసుపత్రి ఎమర్జెన్సీ విభాగాధిపతి డా.టి.అప్పిరెడ్డి మాట్లాడుతూ అత్యవసర సమయంలో ప్రాణరక్షణ చేయడానికి సీపీఆర్ (కార్డియో పల్మనరీ రిససిటేషన్) చేయడం ద్వారా గుండెపోటు వచ్చిన వారి ప్రాణాలను కాపాడవచ్చునన్నారు. ఈ విధానం తెలియక చాలా మందికి సరైన సమయంలో సీపీఆర్ అందక ప్రాణాలను కోల్పోయారని గుర్తు చేశారు. సీపీఆర్‌పై ప్రజలకు అవగాహన కల్పించడానికి సైక్లింగ్ సభ్యులకు మనుషులను పోలిన బొమ్మలపై శిక్షణ అందించామన్నారు.

పెంచిన గ్యాస్ ధరలకు నిరసనగా కూకట్‌పల్లిలో ఆందోళన

ఆందోళన చేపడుతున్న బిఆర్ఎస్ నాయకులు

కెపిహెచ్‌బి కాలనీ, మార్చి 3, ప్రభాత వార్త : కేంద్ర ప్రభుత్వం పెంచిన గ్యాస్ సిలిండర్ ధరలను వెంటనే తగ్గించాలని డిమాండ్ చేస్తూ శుక్ర వారం కూకట్‌పల్లిలో బిఆర్ఎస్ పార్టీ ఆధ్వర్యంలో పెద్దఎత్తున ఆందోళన చేపట్టారు. కేంద్ర ప్రభుత్వానికి వ్యతిరేకంగా టిఎస్‌టిఎస్ చైర్మన్ పాటిమీద జగన్మోహన్‌రావు ఆధ్వర్యంలో కూకట్‌పల్లి పరిసర ప్రాంతాలలో ర్యాలీ నిర్వహించారు. ఈ కార్యక్రమంలో పెద్దఎత్తున బిఆర్ఎస్ శ్రేణులు ర్యాలీలో పాల్గొని కేంద్ర ప్రభుత్వానికి వ్యతిరేకంగా నినాదాలు చేశారు. గ్యాస్, డీజిల్ ధరలు ఎప్పటికప్పుడు పెంచుకుపోతుండడం వల్ల సామాన్య ప్రజలపై పెనుభారం పడుతుందన్నారు. గ్యాస్, డీజిల్ ధరలు తగ్గించేంతవరకు టిఆర్ఎస్ ఆధ్వర్యంలో ఆందోళన కార్యక్రమాలు నిరంతరం కొనసాగుతాయని స్పష్టం చేశారు. ఈ కార్యక్రమంలో పెద్ద సంఖ్యలో మహిళలు, సీనియర్ నాయకులు పాల్గొన్నారు.

విద్యార్థినులకు ట్రాఫిక్ రూల్స్‌పై అవగాహన

విద్యార్థులకు ట్రాఫిక్‌పై అవగాహణ కల్పిస్తున్న ఏసీపీ శంకర్‌రాజు

తార్నాక, మార్చి 3 ప్రభాతవార్త: ఒ.యూ లోని ఆంధ్రమహిళా సభ ఆర్ట్స్, సైన్స్ కళాశాలలో విధ్యార్థినులకు ట్రాఫిక్ రూల్స్‌పై టీటీఐ బేగం పేట్ ఏసీపీ జి.శంకర్‌రాజు అవగాహణ కల్పించారు. ప్రతి ఒక్కరు ట్రాఫిక్‌పై అవగాణ కల్గిఉండాలని, మైనర్లు వాహనాలను నడుపవద్దని ఏసీపీ సూచించారు. రాంగ్‌రూట్, ట్రైబల్ రైడింగ్, సెల్‌ఫోన్ డ్రైవింగ్, జీబ్రా క్రాసింగ్ తధితర అంశాలపై అవగాహణ కల్పించారు. వాహనాలను అతివేగంగా నడిపి ఇతరులకు ప్రమాదం కల్పించవద్దని సూచించారు. వాహనాలు నడిపేసమయంలో ఎప్పుడు దృష్టి, మనసు పూర్తిగా రోడ్డుపైనే నిమఝుం చేయాలని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో టీటీఐ సిబ్బంది ఎన్.వెంకట ప్రసాద్, నర్సింహులు, డా.కె.జాన్సీరాణి, అకాడమిక్ కోఆర్డినేటర్ డా. కె.కరుణా దేవితో పాటు సుమారు 300 మంది విధ్యార్థినులు పాల్గొన్నారు.

అంబర్‌పేటలో చలి వేంద్రం ప్రారంభం

చలివేంద్రాన్ని ప్రారంభిస్తున్న అంబర్‌పేట ఎస్సై శైలజ, చిత్రంలో సేవా యూత్ అసోసియేషన్ అధ్యక్షుడు రచ్చ శ్రీనివాస్

హైదరాబాద్, మార్చి 3 ప్రభాతవార్త : సేవా యూత్ అసోసియేషన్ అధ్యక్షుడు రచ్చ శ్రీనివాస్ ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన చలికేంద్రాన్ని శుక్రవారం అంబర్‌పేట, తులసినగర్ కాలనీలో స్థానిక ఎస్సై శైలజ ప్రారంభించారు. అనంతరం ఆమె స్థానికులకు మజ్జిగ పంపిణి చేశారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ వేసవి కాలంలో చలివేంద్రం ఏర్పాటు చేయడం సంతోషకరమన్నారు. ఇలాంటి చలివేంద్రాలను ఏర్పాటు చేయడానికి సమాజంలోని పలు స్వచ్ఛంద సంస్థలు ముందుకు రావాలని కోరారు.సామాజిక సేవా కార్యక్రమాలు నిర్వహిస్తున్న సేవా యూత్ అసోసియేషన్ అధ్యక్షుడు రచ్చ శ్రీనివాస్‌ను ఈ సందర్భంగా ఆమె అభినందించారు. ఈ కార్యక్రమంలో సేవా యూత్ అసోసియేషన్ ప్రతినిధులు శంకర్, రాజేష్, సంతోష్, దామోదర్, ప్రభాకర్, సతేందర్, టిన్‌కు, శ్రీనివాస్, ఫసి, జయశంకర్, రవి, శ్రీకాంత్, చిన్న పాల్గొన్నారు.

మెరుగైన వైద్యానికి సిఎం రిలీఫ్ ఫండ్ ఎంతో మేలు : మర్రి రాజశేఖర్ రెడ్డి

మెరుగైన వైద్యానికి సిఎం రిలీఫ్ ఫండ్ చెక్కును అందజేస్తున్న మర్రి రాజశేఖర్ రెడ్డి

కంటోన్మెంట్, మార్చి 3 ప్రభాతవార్త: అనారోగ్యంతో బాధపడుతున్న పేద ప్రజలు మృత్యువాత పడకుండా కార్పోరేట్ ఆసుపత్రులలో మెరుగైన వైద్యం చేయించుకునేందుకు ముఖ్య మంత్రి సహాయ నిధి ఎంతగానో ఉపయోగపడుతుందని మల్కాజిగిరి పార్లమెంట్ బిఆర్ఎస్ ఇన్‌ఛార్జి మర్రి రాజశేఖర్ రెడ్డి తెలిపారు. బోయిన్‌పల్లికి చెందిన రోషన్, అనే యువకుడు క్యాన్‌సర్ వ్యాధితో బాధపడుతున్నాడు. మెరుగైన వైద్యం కోసం ముఖ్య మంత్రి సహాయ నిధి నుంచి మంజూరైన 2లక్షల రూపాయల చెక్కును శుక్రవారం రాజశేఖర్ రెడ్డి చేతుల మీదుగా అందజేశారు.ఈ కార్యక్రమంలో కంటోన్మెంట్ బోర్డు మాజీ ఉపాధ్యక్షుడు జక్కుల మహేశ్వర్ రెడ్డి, మాజీ బోర్డు సభ్యులు పాండు యాదవ్, నళిని కిరణ్,ప్రభాకర్, బిఆర్ఎస్ నేతలు పెద్దాల నర్సింహ్మ ముప్పిడి మధుకర్ తదితరులు పాల్గొన్నారు.

గ్యాస్ ధరలపై నిరసన

పెంచిన గ్యాస్ ధరలను నిరసిస్తూ సికింద్రాబాద్ స్టేషన్ వద్ద ఆందోళన చేస్తున్న మంత్రి తలసాని, మాజీ కార్పోరేటర్ ఆకులరూప తదితరులు

అడ్డగుట్ట,మార్చి 3 ప్రభాతవార్త: పెంచిన గ్యాస్ ధరలను నిరసిస్తూ శుక్రవారం మోండా డివిజన్ కార్పోరేటర్ ఆకులరూప హరిక్రిష్ణ ఆధ్వర్యంలో సికి ంద్రాబాద్ స్టేషన్ వద్ద కేంద్ర ప్రభుత్వ

రెండవ బ్యాచ్ అగ్నివీర్ శిక్షణ ప్రారంభం

శిక్షణకు సమాయత్తమైన అగ్నివీర్‌లు

అల్వాల్, మార్చి 3 ప్రభాతవార్త: రెండవ బ్యాచ్ అగ్నివీర్‌లు శిక్షణ నగరంలోని మోహిదీపట్నం ఆర్టిలరీ సెంటర్‌లో ప్రారంభమైంది. గతంలో ఇదే సెంటర్ నుంచి 2263 మంది ప్రాథమిక శిక్షణ పూర్తి చేసుకుని అడ్వాన్స్ శిక్షణ నిమిత్తం సమాయత్తం అవుతున్నారు. రెండవ బ్యాచ్‌లో 3020 మంది అగ్నివీర్‌లు ఎంపిక కాగా వారందరూ ఆర్టిలరీ సెంటర్‌కు చేరుకున్నారు. లెఫ్టినెంట్ జనరల్ టికె చావ్లా డెరెక్టర్ జనరల్ ఆఫ్ ఆర్టిలరీ సీనియర్ కల్నల్ కమాండెంట్ రెజిమెంట్ ఆఫ్ ఆర్టిలరీ సెంటర్‌ను శుక్రవారం సందర్శించి అగ్నివీర్ శిక్షణను పర్యవేక్షించడం జరిగింది. అగ్నివీర్‌లకు కల్పించిన వసతులు శిక్షణా పద్ధతులు పట్ల సంతృప్తి వ్యక్తం చేశారు. ఉత్తమ గన్నర్స్‌గా అగ్నివీర్‌లు ఆర్టిలరీ సెంటర్ నందు తయారు అవుతారని లెఫ్టినెంట్ జనరల్ తెలిపారు. శిక్షణకు సంబంధించి పలు అంశాలు పట్ల అధికారులకు ఆయన సూచనలు సలహాలు ఇచ్చారు.

బౌద్ధనగర్ సమస్యలు పరిష్కరించండి : టీడీపీ

జలమండలి అధికారులకు వినతిపత్రం సమర్పిస్తున్న టీడీపీ నేతలు

సికింద్రాబాద్, మార్చి 3 ప్రభాతవార్త : సికింద్రాబాద్ నియోజకవర్గం బౌద్ధనగర్ డివిజన్‌లోని పలు ప్రాంతాలలో తాగునీటి, డ్రైనేజీ సమస్యలు ఎదుర్కొంటున్నారని, వాటిని పరిష్కరించాలని టీడీపీ సికింద్రాబాద్ ఇన్‌చార్జి వల్లూరపు శ్రీనివాస్ కుమార్ మారేడ్‌పల్లి జలమండలి జీఎం రమణారెడ్డిని కలిసి వినతిపత్రం సమర్పించారు. ఈ సందర్భంగా శ్రీనివాస్ మాట్లాడుతూ బౌద్ధనగర్ డివిజన్‌లోని అంబానగర్‌తో పాటు మరికొన్ని ప్రాంతాలలో తాగునీటి, డ్రైనేజీ సమస్యలు అధికంగా ఉన్నాయని, వాటిని పరిష్కరించాల్సిన పాలకులు నిమ్మకు నీరెత్తినట్లుగా వ్యవహరిస్తున్నారని అన్నారు. ఈ కార్యాక్రమంలో మంద వెంకటస్వామి, శ్రీశైలం, మంద మురళి, నేతలు పాల్గొన్నారు.

ఆధ్యాత్మిక చింతనతోనే మానసిక ప్రశాంతత లభిస్తుంది : మంత్రి తలసాని

బేగంపేట మార్చి 3,ప్రభాతవార్త : ఆధ్యాత్మిక చింతనతోనే మానసిక ప్రశాంతత లభిస్తుందని,రాష్ట్ర పశుసంవర్ధక,మత్స్య పాడిపరిశ్రమల అభివృద్ధి,సినిమాటోగ్రఫీ శాఖల మంత్రి తలసాని శ్రీనివాస్ యాదవ్ అన్నారు.శుక్రవారం సనత్‌నగర్ నియోజకవర్గం పరిధిలోని రాంగోపాల్‌పేట డివిజన్ ఓల్డ్‌గ్యాస్ మండీలో మంత్రి శ్రీనివాస్‌యాదవ్ వ్యక్తిగత నిధులతో పురన్నిర్మించిన శ్రీశ్రీశ్రీ ఉప్పలమ్మ దేవాలయ ప్రారంభోత్సవం విగ్రహ ప్రతిష్ట పూజా కార్యక్రమాల్లో కుటుంబ సభ్యులతో కల్సి పాల్గొన్నారు.వేద పండితుల మంత్రోచ్ఛారణల మధ్య శాస్త్రోక్తంగా ఘనంగా విగ్రహ ప్రతిష్ట నిర్వహించారు.పూజలలో పాల్గొన్న అనంతరం పండితులు మంత్రి దంపతులకు ఆశీర్వచనం చేసి తీర్థ ప్రసాదాలను అందజేసారు.ఆలయ కమిటీ సభ్యులు మంత్రిని ఇతర కుటుంబ సభ్యులను ఘనంగా సన్మానించారు.ఈ సందర్భంగా మంత్రి మాట్లాడుతూ మన సంస్కృతి,సాంప్రదాయాలు ఎంతో గొప్పవని,వాటిని పరిరక్షించుకోవాల్సిన బాధ్యత ప్రతి ఒక్కరిపై ఉందన్నారు.తెలంగాణా రాష్ట్రం ఏర్పడిన తరువాతనే ఆలయాలు ఎంతో అభివృద్ధి చెందాయన్నారు.సనత్‌నగర్ నియోజకవర్గం పరిధిలోని ప్రముఖ దేవాలయాలు బల్కంపేట ఎల్లమ్మ,మహాకాళీ,గణేష్ తదితర దేవాలయలలో భక్తులకు అన్ని రకాల సౌకర్యాలు

మంత్రి తలసానిని సత్కరిస్తున్న ఆలయ కమిటీ సభ్యులు

కల్పించే విధంగా అభివృద్ధి చేసిన విషయాన్ని వివరించారు.అంతే కాకుండా ప్రజల సమస్యలను తెల్సుకుని వాటిని పరిష్కరిస్తున్నట్లు చెప్పారు. ఈ పూజా కార్యక్రమంలో సికింద్రాబాద్ పార్లమెంట్ నియోజకవర్గం బీఆర్ఎస్ పార్టీ ఇంచార్జి తలసాని సాయికిరణ్ యాదవ్,తలసాని స్కైలాబ్ యాదవ్,మాజీ కార్పోరేటర్లు అత్తెల్లి అరుణా శ్రీనివాస్‌గౌడ్, మల్లిఖార్జునగౌడ్, అత్తెల్లి శ్రీనివాస్ గౌడ్, కాలనీ ప్రతినిధులు మనోజ్,మహేష్, శేషు, చందు, వినోద్ లడ్డూ పాల్గొన్నారు.

కాలుష్యంలేని నగరం కోసం కృషి చేయాలి

సైఫాబాద్, మార్చి 3 ప్రభాతవార్త: నిజాం కళాశాలకు చెందిన అనేక మంది విద్యార్థులు పర్యావరణాన్ని కాపాడాలని కోరుతూ శుక్రవారం బషీర్‌బాగ్‌లోని బాబూ జగ్జీవన్‌రామ్ విగ్రహం ఎదుట ప్లకార్డులతో ప్రదర్శన చేపట్టారు. ప్రదర్శనలో పాల్గొన్న విద్యార్థులు మొక్కలను నాటాలని, కాలుష్యాన్ని అంతమొందించాలని, భావి తరాలకు కాలుష్యంలేని వాతావరణాన్ని అందించాలని కోరుతూ పెద్ద ఎత్తున నినాదాలు చేశారు. ఈ సందర్భంగా విద్యార్థి నాయకులు మాట్లాడుతూ హైదరాబాద్ నగరంలో రోజురోజుకు కాలుష్యం పెరిగిపోతున్నదని దీంతో ప్రజలు రకరకాల జబ్బులకు గురవుతున్నారని ఆందోళన వ్యక్తం చేశారు.

బషీర్‌బాగ్‌లో ప్రదర్శన నిర్వహిస్తున్న విద్యార్థులు

సనత్ నగర్ నియోజకవర్గం పరిధిలోని బేగంపేట ఓల్డ్‌కస్టమ్స్ బస్తీలో గ్యాస్ ధర పెరగడంతో కట్టెలపొయ్యిపై వంట చేసి వినూత్నంగా నిరసన తెలిపిన మాజీ ఎమ్మెల్యే కాట్రగడ్డ ప్రసూన

నూతన పోస్టాఫీస్ ప్రారంభం

బాలయ్యనగర్‌లో ఏర్పాటు చేసిన పోస్ట్ ఆఫీసు సభ్యులతో స్థానికులు

జీడిమెట్ల, మార్చి3 ప్రభాతవార్త: కుత్బుల్లాపూర్ నియోజకవర్గం బాలయ్యనగర్‌లో శుక్రవారం నతూన పోస్ట్ ఆఫీస్‌ను సౌత్ డివిజన్ అధికారి శ్రీనివాస్ నాయక్ ప్రారంభించారు. ఈ సందర్భంగా శ్రీనివాస్ నాయక్ మాట్లాడుతూ నగర శివారులో విస్తరిస్తున్న కాలనీలు, పెరుగుతున్న జనాభాకు అనుగుణంగా బాలయ్యనగర్ ప్రజల విజ్ఞప్తి మేరకు నూతన పోస్ట్ ఆఫీస్‌ను ఏర్పాటు చేశామన్నారు. కేంద్ర ప్రభుత్వం ప్రవేశపెట్టిన వివిధ రకాల పథకాలతో పాటు బ్యాంక్ అకౌంట్ తరహా పోస్ట్ ఆఫీసులో అకౌంట్ ఓపెన్ చేసి లావాదేవీలు జరుపుకోవచ్చునన్నారు. అనంతరం బాలయ్యనగర్ సంక్షేమ సంఘం అధ్యక్షుడు నాగేష్, కాలనీ వాసులు సౌత్ డివిజన్ అధికారికి కృతజ్ఞతలు తెలిపారు.

తెలుగువారి ఆత్మగౌరవాన్ని కాపాడేందుకు టిడిపిని ఎన్టీఆర్ స్థాపించారు

చిక్కడపల్లి మార్చి 3 ప్రభాతవార్త: తెలంగాణ గడ్డపైనే ఎన్టీఆర్ తెలుగు దేశం పార్టీని ప్రకటించారని, తెలుగు వారి ఆత్మగౌరవాన్ని కాపాడేందుకు టిడిపిని స్థాపించారని, సమిష్టిగా కృషి చేసి రాష్ట్రంలో పార్టీకి తిరిగి కార్యకర్తలు, నాయకులు పూర్వవైభవం తీసుకురావాలని ఆ పార్టీ సికింద్రాబాద్ పార్లమెంట్ అధ్యక్షుడు పి.సాయి బాబా పిలుపు నిచ్చారు. శుక్రవారం చిక్కడపల్లి వేంకటేశ్వరస్వామి ఆలయం వీధిలో ఇంటింటికి తెలుగుదేశం పార్టీ కార్యక్రమం రామ్‌నగర్ డివిజన్ పార్టీ అధ్యక్షుడు చంద్రమోహన్‌గౌడ్ ఆధ్వర్యంలో జరిగింది. మొదట శ్రీవారి ఆలయంలో పూజలు నిర్వహించిన అనంతరం ఈ కార్యక్రమాన్ని చేపట్టారు. వర్కింగ్ ప్రెసిసంట్, నల్లెల కిషోర్, రాష్ట్ర నేత రవీంద్రాచారి, డివిజన్ నేత శివకృష్ణ, ఉదయ్‌గుప్త, శంకర్, నాయుడు, కవాడీగూడ నుంచి సత్యనారాయణ, యాదగిరి, రవిగౌడ్, గాంధీనగర్ నుంచి రాజు, సుధాకర్, ముషీరాబాద్ నుంచి అశోక్, ఇస్మాయిల్ తదితరులు పాల్గొన్నారు.

పాల్గొన్న సికింద్రబాద్ పార్లమెంట్ అధ్యక్ష, ప్రధాన కార్యదర్శులు పి.సాయిబాబా, పలుస బాల్‌రాజ్‌గౌడ్

జిల్లా పరిషత్ పాఠశాలలో వీధి కుక్కలపై విద్యార్థులకు అవగాహన

కొంపల్లి, మార్చి3 ప్రభాతవార్త: కుత్బుల్లాపూర్ నియోజకవర్గం కొంపల్లి మున్సిపాలిటీ పరిధిలోని కొంపల్లి జిల్లా పరిషత్ పాఠశాల విద్యార్థులకు గురువారం వీధి కుక్కల బారి నుంచి తమను తాము ఎలా రక్షించుకోవాలనే అంశంపై అవగాహన కల్పించారు. తెలంగాణ ప్రభుత్వ ఆదేశాల మేరకు కొంపల్లి మున్సిపాలిటీ పరిధిలో చైర్మన్ సన్న శ్రీశైలం యాదవ్ ఆధ్వర్యంలో ప్రతి పాఠశాల లో విద్యార్థులకు అవగాహన కల్పించారు. ఈ కార్యక్రమంలో మున్సిపల్ కమిషనర్ కె.శ్రీహరి, డీఈఈ బి.చిరంజీవులు, మేనేజర్ సీహెచ్ శ్రీనివాస్‌గౌడ్, ఈఈ కన్నెశ్వర్, జూనియర్ అసిస్టెంట్ రంజిత్, సానిటరీ ఇన్‌స్పెక్టర్ రమేష్‌బాబు, పాఠశాల ఉపాధ్యాయులు, సిబ్బంది పాల్గొన్నారు.

విద్యార్థులకు అవగాహన కల్పిస్తున్న ఉపాధ్యాయులు

అన్ని కుల సంఘాలకు సమ ప్రాధాన్యత : వెంకటేష్ యాదవ్

నార్సింగి, మార్చి3 ప్రభాతవార్త : నార్సింగి మున్సిపల్ పరిధిలో అన్ని కుల సంఘాలకు సమ ప్రాధాన్యత నిస్తున్నామని వైస్ చైర్మన్ వెంకటేష్ యాదవ్ పేర్కొన్నారు. శుక్రవారం నార్సింగి మున్సిపల్ పరిధిలోని ఏడో వార్డులో ముదిరాజ్ కుల సంఘం మొదటి అంతస్థు నిర్మాణ పనులను స్థానిక కార్పోరేటర్ గొర్ల అరుణజ్యోతి యాదవ్‌తో కలిసి వెంకటేష్ యాద వ్ పనులు ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఎన్నికల వేళ నార్సింగి ప్రజలకిచ్చిన ప్రతీ హామీని చేతల్లో చేసి చూపించామన్నారు. ముఖ్యంగా మౌళిక వసతులైన తాగునీరు, డ్రైనేజి, వీధి దీపాలు, అంతర్గత రోడ్లు, స్మశాన వాటికలు, పార్కులు, తరగతి గదులు వంటివి వేగంగా పూర్తి చేశామన్నారు.

నార్సింగి మున్సిపాలిటీలోని ఏడో వార్డులో ముదిరాజ్ భవనం మొదటి అంతస్థు నిర్మాణ పనులు ప్రారంభిస్తున్న వైస్ చైర్మన్ వెంకటేష్ యాదవ్

ముగిసిన హాత్ సే హాత్ జోడో యాత్ర

అల్వాల్, మార్చి 3 ప్రభాతవార్త: కౌకూర్‌లో హాత్ సే హాత్ జోడో యాత్ర శుక్రవారంతో ముగిసింది. గత మూడు రోజులుగా డిసిసి అధ్యక్షుడు నందికంటి శ్రీధర్ ఇంటింటికి తిరిగి ప్రజా సమస్యలు అడిగి తెలుసుకున్నారు. అనంతరం ఆయన మీడియాతో మాట్లా డారు. ప్రజలు సమస్యలు వలయంలో కొట్టుమిట్టాడుతు న్నారని పేర్కొన్నారు. కనీస వసతులు కరువైన నేపథ్యంలో ప్రభుత్వంపై తీవ్రమైన అసంతృప్తి కనపడుతోందని తెలిపారు. కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి వచ్చిన వెంటనే గ్యాస్ సిలిండర్ ఐదు వందలు రూపాయలుకే సరఫరా చేస్తుందన్నారు. పేదలు ఇంటి నిర్మాణా నికి ఐదు లక్షలు ఇస్తామని వివరిం చారు.

IN THE COURT OF HON'BLE I Addl. JUNIOR CIVIL JUDGE Cum-V M.M. MEDCHAL MALKAJGIRI DISTRICT AT:LB NAGAR
O.S. No. 2679 of 2022

Between:
1 .DOMMATI KOMURAIAH, S/o lingaiah aged about 54 years, occ: business, R/o ST2-647 Centinary Colony, Ratnapur, KAmanpur, Ramagiri, Peddapalli District
2. DOMMATI VANAJA, W/o. Dommati Komuraiah, Aged about 47 years, occ: housewife, R/o ST2-647 Centinary Colony, Ratnapur, Kamanpur,Ramagiri, Peddapalli District
3. DOMMATI ANVESH, S/o Dommati Komuraiah, Aged about 26 years, occ: private employee, R/o ST2-647 Centinary Colony, Ratnapur, KAmanpur, Ramagiri, Peddapalli District
...Plaintiffs
AND
1. The Tahsidar, Ghatkesar Mandal Medchal malkajgiri district
2. All Concerned ...Defendants

N O T I C E

Please take Notice, that the above case is filed by the plaintiffs against Defendants for Declaration to Declare the plaintiffs Legal heirs of the deceased Late Dommati Rakesh, S/o. D. Komuraiah, vide O.S.No. 2679 of 2022. That the suit scheduled property is to the extent of 200 Sq.yards, in Sy. No. 744, situated at korremula village, Ghatkesar Mandal, M-M. District, erstwhile Rangaredd District, having boundaries. NORTH:PLOT NO.1716, SOUTH: PLOT 1714, EAST: PLOT NO.1722, WEST: 30'' ROAD and the same stands posted on 14.03.2023 for your appearance, either by personally or through your counsel on the above said date before the Hon'ble I Addl Junior civil judgeb -cum- V M.M., Uppal, Medchal-Malkajgiri District, at L.B. Nagar otherwise the case will be decided as per due process of law. Hence this Notice.

[By Order of the Court]
MOHAMMED ZUBAIR AKRAM
2-3-717, Lalbagh, Amberpet, Hyderabad. **Ph: 9949862999**

GENERAL PUBLIC HEREBY

The general public is hereby informed that our client **(1) Smt. S.BHARATHI** W/O Late Singarapu Sri Krishna, aged about 60 year, Occ: House hold, R/o. H.No.23-5-683, Lal Darwaza, Shah Ali, Banda, Hyderabad, T.S. **(2) Smt. SINGARAPU SNEHA** D/O Late Singarapu Sri Krishna, aged about 30 year, Occ: Private Employee, R/o. H.No.23-5-1043, Murad Mahal, Gowlipura, Hyderabad, T.S,hereby revoke, and rescind the Power of Attorney executed by us on 02.07.2022 in favour of **Sri SUDHIR KUMAR SRIVASTAV** S/O Anil Kumar Srivastav, aged about 48 year, Occ: Business, R/o.H.No.23-6-983/6, Shah Ali Banda, Kishan Parshad Devdi, Hyderabad, T.S. We are also revoke all authority, rights and power granted by us thereunder. It is also informed that the General public that, if any person deals with above said person Sri SUDHIR KUMAR SRIVASTAV with regard to purchaser or any kind of transaction in by mentioning Attorney represent of principal now it not valied word. In respect of house bearing No. 23-5-683, admeasuring 203 Sq.yards or 169.72 Sq.meters, situated at Lal Darwaza, Shah Ali Banda, Hyderabad, T.S. we are not liable for any kind transaction with the above said person, in spite of this caution notice if any person or persons transaction into any type of transaction then, they will doing so then own risk. Hence, the General Public is hereby restrained from dealing with the property in any manner and if done so shall be on their own risk and peril.

SNEHA NYALKALKAR
ADVOCATE
#Flat No.507, Tarajeet Apartmnt, Beside Kimit College, Narayanaguda, Hydrabad
Cell No.7661027770.

BEFORE DEBTS RECOVERY TRIBUNAL- II
1st FLOOR, TRIVENI COMPLEX, ABIDS, HYDERABAD
O. A. / 295 / 2022

Between:
UNION BANK OF INDIA,
Pragathinagar Branch, Kukatpally, Hyderabad. ...Applicant
And
M/s. Nandini Green House Farms Pvt. Ltd., and others ...Defendants

To,
Smt. B. Prabhavathi W/o. Sri B. Venkateswarlu (D.3), Director of M/s. Nandini Green House Farms Pvt. Ltd., a/a Major, Occ: Business, R/o. H.No. 2-62/F-14, Laxmi Sai Enclave, Madhuranagar, Nizampet Village, Hyderabad - 500 072.

ERRATA NOTICE TO PAPER PUBLICATION NOTICE DT.14.1.2023 IN VAARTHA TELUGU DAILY

As per the notice dt.14.1.2023, for your appearance, along with two other defendants, your name was written as Smt. B. Padmavathi W/o. Sri B. Venkateswarlu, instead of Smt. B. Prabhavathi W/o. Sri B. Venkateswarlu, as defendant No.3, the same is modified by this Errata Notice, based on orders of the court dt.17.2.2023.

The above said O.A. filed forrecovery of Rs.5,64,35,356/- and you are directed to appear on the court in my earlier notice on 17.2.2023, as you are guarantor / mortgagor / borrower and this notice should be read as part and parcel of earlier paper publication notice dt. 14.1.2023, for appearing on 5.4.2023. before the Registrar, at 10:30 A.M. failing which the application shall be heard and decided in your absence.

// BY ORDERS OF THE COURT //
Sd/- A.V.S.S. PRASAD
Advocate for Applicant
1-9-309/1 & 1-9-295/26, Flat No.103, Jagannadh Residency, Vidyanagar, St.No.6, Hyderabad-044.
Email:prasadavss91@yahoo.com
Cell No.9849038467

BEFORE THE DEPUTY REGISTRAR OF CHITS/ARBITRATOR RED HILLS AT HYDERABAD. ABR/CF/NO:211/2022.
BETWEEN:-
M/S.MARGADARSI CHIT FUND PRIVATE LIMITED, KOTHI BRANCH, Represented By its Foreman / Branch Manger. ...Disputant
and
Mr.Chelluri Venkata Surya Satya Prasad & Others ...Opponents
To
Opponent No:01: Mr.Chelluri Venkata Surya Satya Prasad, S/o Late Chelluri Satyanarayana Murty, DOB:06.03.1966, Occ: Porp, M/s XCEL Pharma: P.No:821 D.No:37-18/16/2, Opp:Bhagivathi Water Company, Defence Colony Sainikpuri Secunderabad-500094. R/o.P.No:80, H.No:5-9-51/80, Kalyan Gardens, Beside, Ramakrishna Talent School, Near Sai Baba Temple, Sainikpuri, Secunderabad-5000094.
Opponent No.2: Mr.Alety JeevanReddy, S/o Late Alety Laxma Reddy, DOB:15.08.1977, Occ:Doctor / Partner, M/s Tulsi Hospitals A-12, Electronic Complex, ECIL X Roads, Kushaiguda, Hyderabad-500062. R/o. P.No:136, Near Saibaba Temple Sainathapuram Colony, Sainathapuram, DR A S Rao Nagar, Hyderabad-500062.
Opponent No.3: Mr.Kisari Purnachander, S/o Kisari Sudhakar, DOB:28.08.19787, Occ:Doctor, M/s.Tulasi Hospitals, A-12 Electronic Complex, ECIL X Roads, Kushaiguda, Hyderabad-500062. R/o Flat No:106, H.No:1-1-365/A, Siddamsetty, Himasai Heights, Bakaram, Gandhi Nagar, Hyderabad-500080.
Opponent No.4: Mrs.Kisari Naga Parameswari, W/o Kisari Purnachander, DOB:05.07.1982, W/as: H R & Admin Manager, Tulasi Hospital, A-12, Electronic Complex, ECIL X Roads, Kushaiguda Hyderabad-500062. R/o Flat No:106, H.No:1-1-365/A, Siddamsetty's hima Sai Heights, Bakaram, Gandhi Nagar, Hyderabad-500020.
Please Take notice that the above Dispute is filed against you for recovery of RS.6,84,511/- (Six Lakhs Eighty Four Thousand Five hundred Eleven Rupees Only) and the same is posted to 14.03.2023 Your appearance before the office of Deputy Registrar of Chits / Arbitrator, R.Rdist. T.S at 11.00 A.M. If you fail to attend the office of Deputy Registrar of Chits / Arbitrator on that day the matter will be heard and decided exparty.
//BY ORDER OF THE DEPUTY REGISTRAR OF CHITS / ARBITRATOR// FOREMAN/BRANCH MANAGER FOR DISPUTANT COMPANY

BEFORE THE DEPUTY REGISTRAR OF CHITS/ARBITRATOR RED HILLS AT HYDERABAD. ABR/CF/NO:135/2022.
BETWEEN:-
M/S.MARGADARSI CHIT FUND PRIVATE LIMITED, KOTHI BRANCH, Represented By its Foreman / Branch Manger. ...Disputant
and
Mr.Mohammed Abdul Hameed & Others ...Opponents
To
Opponent No:01. Mr.Mohammed Abdul Hameed, S/o Mohammed Abdul Ghani, DOB:08.02.1984, W/as: Media Manager, The ART Department (Adventrising, 1st Floor, Sun Towers, Near PVB ICON, Hiteh City, Madhapur, Hyderabad-500081. R/o F.No:302, Sai Charan Residency, New No:9-7-255, (OLD 9-7-100) Maruthi Nagar, Santosh Nagar, Hyderabad-500059.
Opponent No:02. Mr.Mohd Abdul Aziz, S/o Mohd Abdul Ghani, DOB:02.09.1980, W/as: Senior Manager (C.E), EMP.CODE: HYD0266, Max Life Insurance Compaly Ltd., 4th Floor, Narsapur house, Himayath Nagar, Hyderabad-500029. R/o Flat.No: 302, 16-4-643/1, Roshan Residency, Dabeerapura Railway Station, Chanchalguda, Hyderabad-500024.
Opponent No:03. Mr.Mohd Meraj, S/o Mohd Basheer, DOB:08.05.1983, OCC: Proprietor, M/s.Meraj Printers, (Screen and offset printing), Shop No:12, HI-Line, Ansari Comples, Opp Crecent Hospital, Mehdipatnam, Hyderabad-500028. R/o H.No:8-2-741/7/A, Balaji Grand, Bhola Nagar, Road No: 12, Khairtabad, Banjarahills, Hyderabad-500034.
Opponent No:04. Mr.Mohammed Qizar, S/o Mohd Ali, DOB:04-05-1983, W/as Senior Associate (C & S) EMP.Code: 00641254, GMI-Customer Care Cell, Local Head Office, S B I, Bank Street, Koti Hyderaabad-500095. R/o H.No:9-4-131/20/A, Akberbagh, Tolichowki, Hyderabad-500008.
Please Take notice that the above Dispute is filed against you for recovery of RS.3,58,144/-(Three Lakhs Fifty Eight Thousand One hundred Fourty Four Rupees Only) and the same is posted to 14.03.2023 Your appearance before the office of Deputy Registrar of Chits / Arbitrator, R.Rdist. T.S at 11.00 A.M. If you fail to attend the office of Deputy Registrar of Chits / Arbitrator on that day the matter will be heard and decided exparty.
//BY ORDER OF THE DEPUTY REGISTRAR OF CHITS / ARBITRATOR// FOREMAN/BRANCH MANAGER FOR DISPUTANT COMPANY

BEFORE THE DEPUTY REGISTRAR OF CHITS/ARBITRATOR RED HILLS AT HYDERABAD. ABR/CF/NO:138/2022.
BETWEEN:-
M/S.MARGADARSI CHIT FUND PRIVATE LIMITED, KOTHI BRANCH, Represented By its Foreman / Branch Manger. ...Disputant
and
Mrs.G.Vijaya Lakshmi & Others ...Opponents
To
Opponent No:01. Mrs.Gaju Vijaya Lakshmi, W/o Gaju Japal, DOB:26.01.1962 W/as:Peon, EMP Code:00641341, S.B.H, Zonal Office, R P Road, Patny Circle, Secunderabad-500003, R/o Flat No:16, Block No: 102, Rajiv Gruhakalpa. R.C Colony, Bandlaguda, Keesara (M), Medchal, Malkajgiri Dist-500094.
Previous R/o H.No:5-4-143, Pedda Kandiguda, Near Astalaxmi Temple, Sainikpuri, Hyderabad.
Opponent No:02. Mr.Madagouni Narsimha, S/o M.Ramulu, DOB:06.07.1968, W/as: Daftary, EMP.Code:00632446, S.B.I Bank, Bank Colony, Near Metro Station, L.B Nagar, Hyderabad-500074. R/o.H.No:3-7-19, 2nd Floor, R.T.C Colony, Near Durga Bhavani Restaurant, Opp:Kamineni Hospital, L.B Nagar, Hyderabad-500074.
Previous O/o ADD: S.B.H, Reg-II, Secunderabad at IDDL Colony, Balanagar, Hyderabad.
Opponent No:03. Mr.Raj Prabhu S/o Rajaiah, DOB:10.05.1959, W/as:Head Armed Guard, Emp.Code:00639739, S.B.H Zonal Office, R.P Road, Patny Circle, Secunderabad-500003, R/o.H.No:5-4-143/1, Kandiguda, Near Astalaxmi temple, Sainikpuri, Secunderabad-500094.
Opponent No:04. Mr.Boggula Venkata Subbanna, S/o B.Ambanna, DOB:01.06.1981, W/as:Peon Emp Ocde:00641233, S.B.I. Administrative Office, 4th Floor, R.P Road, Panty Circle, Secunderabad-500003. R/o H.No:2-348, Suraram Colony, Quthubullapur, Ranga Reddy Dist-500055.
Previous O/o. Add: S.B.H, Zonal Office, R.p Road, Patny Circle, Secunderabad.
Opponent No:05. Mr.Kathumuthu Jayaprakash. S/o Kathumuthu, DOB:03-12-1946, Occ:Pensioner, H.No:1745, Pension Pura, Risala Bazar, Bolarum, Secunderabad-500010.
Opponent No:06. Mr.Jaipal Jairaj, S/o G.Jaipal, DOB:09.10.1993, Occ:Decoration of Function Halls. R/o Flat.No:16, Block No:102, Rajiv Gruhakalpa, R.C.Colony, Bandlaguda, Keesara(M), Medchal Malkajgiri Dist-500000.
Previus R/o ADD:H.No:5-4-143, Pedda Kandhi Guda, Astalaxmi Temple, Sainikpuri, Sec-bad.
Please Take notice that the above Dispute is filed against you for recovery of RS.55,220/-(Fifty five Thousand Two Hundred Twenty Rupees Only) and the same is posted to 14.03.2023 Your appearance before the office of Deputy Registrar of Chits / Arbitrator, R.Rdist. T.S at 11.00 A.M. If you fail to attend the office of Deputy Registrar of Chits / Arbitrator on that day the matter will be heard and decided exparty.
//BY ORDER OF THE DEPUTY REGISTRAR OF CHITS / ARBITRATOR// FOREMAN/BRANCH MANAGER FOR DISPUTANT COMPANY

BEFORE THE DEPUTY REGISTRAR OF CHITS/ARBITRATOR RED HILLS AT HYDERABAD. ABR/CF/NO:134/2022.
BETWEEN:-
M/S.MARGADARSI CHIT FUND PRIVATE LIMITED, KOTHI BRANCH, Represented By its Foreman / Branch Manger. ...Disputant
and
Mr.Chelluri Venkata Surya Satya Prasad & Others ...Opponents
To
Opponent No:01. Mr.Chelluri Venkata Surya Satya Prasad, S/o Chelluri Satyanarayana Murthy, DOB:06.03.1996, Occ: Proprietor, M/s XCEL Pharma, Plot No:821, D.No:37-18/16/2, Defence Cly, Sainikpuri, Secunderabad-500094. R/o.Plot No:80, Kalyan Gardens Behind Sainikpuri, Sainikpuri (p) Secunderabad-500094.
Opponent No.02: Mr.Kisari Purnachander, S/o Kisari Sudhakar, DOB:28.08.1978, Occ:Director, M/s Tulsi Hospitals, A-12, Electronic Complex, ECIL X-Roads, Kushaiguda, Hyderabad-500062. R/o F.No: 106, 1-1-365/a, Siddamsetty, Himasai Heights Bakaram, Gandhi Nagar, jawahar Nagar, Hyderabad-500080.
Opponent No.03: Mr.Alety Jeevan Reddy, S/o Alety Laxma Reddy, DOB:15.08.1977, Occ: Managing Director, M/s Tulsi Hospitals, A-12, Electronic Complex, ECIL X-Roads, Kushaiguda, Hyderabad-500062. R/o P.No:136, Sainathauram, Near Sai Baba temple, sainathapuri Colonym A S Rao Nagar, Hyderabad-500062.
Opponent.No.04: Mrs. Kisari Naga Parameswari, W/o Kisari Purnachander, DOB:05.07.1982, W/as. HR & ADMIN, M/s Tulasi Hospitals, A-12, Electronic Complex, ECIL X-Roads, Kushaiguda, Hyderabad-500062. R/o. F.No:106, 1-1-365/A, Siddamsetty, Hima Sai Heights, Bakaram, Gandhinagar, Jawahar Nagar, Hyderabad-500080.
Please Take notice that the above Dispute is filed against you for recovery of RS.5,55,996/-(Five Lakhs Fifty Five Thousand Nine Hundred Ninty Six Rupees Only) and the same is posted to 14.03.2023 Your appearance before the office of Deputy Registrar of Chits / Arbitrator, R.Rdist. T.S at 11.00 A.M. If you fail to attend the office of Deputy Registrar of Chits / Arbitrator on that day the matter will be heard and decided exparty.
//BY ORDER OF THE DEPUTY REGISTRAR OF CHITS / ARBITRATOR// FOREMAN/BRANCH MANAGER FOR DISPUTANT COMPANY

BEFORE THE DEPUTY REGISTRAR OF CHITS/ARBITRATOR RED HILLS AT HYDERABAD. ABR/CF/NO:136/2022.
BETWEEN:-
M/S.MARGADARSI CHIT FUND PRIVATE LIMITED, KOTHI BRANCH, Represented By its Foreman / Branch Manger. ...Disputant
and
Mr.Rachakonda Govind Rao & Others ...Opponents
To
Opponent No:01. Mr.Rachakonda Govind Rao, S/o R.Yadagiri, BOD:31/08/1970, W/as:Office Subordinate, EMP.Code: 2591020, Government High School, Hill Street, Secunderabad-500003. R/o H.No: 9-2-265/66, Rezimental Bazar, Secunderabad-500025.
Opponent No.02. Mr.Danaboina Anil Yadav, S/o D.Sadhanand, DOB:25-08-1982, Occ:Proprietor, M/s Anil Yadav Milk Products & Kirana, H.No:1-3-183/39/14, Flat No:301, Sai Residency, Thallabasthi, Kavadiguda, Hyderabad-500080.
Opponent No.03. Mr.Mamidala Vasudev, S/o M.Rajamallaiah, DOB:02-01-1966, Occ:Proprietor, M/s Balaji Motors, Plots No:129 & 130, Raghavendra Nagar, Peerzadiguda, Uppal, Medchal Malkajgiri Dist-500039. R/o Plot No:302, K P Residency, Seethaphalmandi, Sec-Bad-500061.
Opponent No.04. Mr.Dasari Raj Kumar, S/o D.Somaiah, DOB:13-06-1966, W/as; Stenographer, EMP.Code:1654/MES-194482, O/o.Chief Engineer (R & D), Near JBS, PICket, SEC-BAD-500003. R/o Q.No:10/C, Type-3, Bbu Rao Colony, Sikh Village Sec-Bad-500009.
Opponent No.05: Mr.Mandula Mahender, S/o M.Jaihind, DOB:05-06-1983, W/as:Nursing Orderly, EMP.Code:2522911, S R R I T & CD, Govt Fever Hospital, Nallakunta, Hyderabad-500044. R/o H.No:13-3-506/38/18/A/1, Keshava Swamy Nagar, Jiyaguda, Hyderbad-500006.
Opponent No.06: Mr.Ra

కాంగ్రెస్ భిక్షతోనే కేసీఆర్ కుటుంబానికి పదవులు

పేరుకుపోయిన చెత్తను పరిశీలిస్తున్న చల్లా, దేప తదితరులు

ఎల్.బి.నగర్, మార్చి 3 ప్రభాతవార్త : కాంగ్రెస్ భిక్షతోనే సిఎం కేసీఆర్ కుటుంబం పదవులు అనుభవిస్తున్నారని డిసిసి అధ్యక్షుడు చల్ల నరసింహారెడ్డి, మహేశ్వరం నియోజకవర్గం కాంగ్రెస్ నాయకుడు దేప భాస్కర్‌రెడ్డి పేర్కొన్నారు. కాంగ్రెస్ పార్టీ ఆధ్వర్యంలో హాథ్ సే హాథ్ జోడో అభియాన్ పాద యాత్రలో భాగంగా సరూర్‌నగర్‌డివిజన్ పరిధిలోని కొత్తపేట్ చౌరస్తానుంచి గడప గడపకు తిరుగుతూ ప్రబుత్వ వైఫల్యాలను ప్రజలకు తెలియజేస్తూ, స్థానిక సమస్యలు అడిగి తెలుసుకున్నారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ దశాబ్దాలుగా కాంగ్రెస్ పార్టీ ప్రజా సంక్షేమాన్ని దృష్టిలో పెట్టుకొని అనేక అభివృద్ధి పనులు చేపట్టింది అనే విషయాన్ని బిజెపి, బీఆర్ఎస్ పార్టీ నాయకులు గుర్తుంచుకోవాలన్నారు. ప్రత్యేక తెలంగాణ రాష్ట్రాన్ని ఇచ్చిన సోనియాగాంధీని కాంగ్రెస్ పార్టీని విమర్శిస్తున్న కేసీఆర్ అవకాశవాద రాజకీయాలు చేస్తున్నారని ఆరోపించారు. ఈ కార్యక్రమంలో బడంగ్ పేట్ మున్సిపల్ మేయర్ చిగురింత పారిజాతనర్సింహారెడ్డి, మాజీ జడ్పీటీసీ ఏనుగు జంగారెడ్డి, యువజన కాంగ్రెస్ రాష్ట్ర నాయకుడు చిలుకా ఉపేందర్‌రెడ్డి, పున్న గణేష్‌నేత, గట్ల రవీంద్ర, బంగారుబాబు, బండి మధు, ఎన్ఎస్‌యుఐ శివ, సామిడి గోపాల్‌రెడ్డి, బాలునాయక్ పాల్గొన్నారు.

గ్యాస్ ధరల పెంపునకు నిరసనగా కాంగ్రెస్ ధర్నా

ఉప్పల్‌చౌరస్తాలో వంటావార్పు నిర్వహిస్తున్న కాంగ్రెస్ నేతలు

ఉప్పల్, మార్చి 3 ప్రభాతవార్త : గ్యాస్ ధరల పెంపునకు నిరసనగా కాంగ్రెస్ పార్టీ ఏ బ్లాక్ కమిటి ఆధ్వర్యంలో శుక్రవారం ఉప్పల్ చౌరస్తాలో భారీ ఎత్తున ధర్నా నిర్వహించారు. ఏ బ్లాక్‌అధ్యక్షుడు మందముల్ల పరమేశ్వర్‌రెడ్డి ఆధ్వర్యంలో జరిగిన ఈ కార్యక్రమంలో పలువురు పార్టీ నేతలు పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ కేంద్ర ప్రభుత్వం కార్పొరేట్ శక్తులకు దేశాన్ని ప్రధాని మోడీ దోచి పెడుతున్నారని ఆరోపించారు. గ్యాస్, పెట్రోల్, డీజిల్ ధరలు పెంచి నిత్యావసరధరలపై తీవ్ర ప్రభావం పడుతుందన్నారు. రెండేళ్ల కాలంలో మోడీ ప్రభుత్వం గ్యాస్ సిలిండర్‌పై రూ.ఐదు వందలు పెంచిందని తెలిపారు. దేశానికి మంచి రోజులు రావాలంటే కాంగ్రెస్ పార్టీతోనే సాధ్యమవుతుందన్నారు. ఈ సందర్భంగా ఉప్పల్ చౌరస్తాలో కట్టెల పొయ్యి ఏర్పాటు చేసి వంటావార్పు నిర్వహించారు. అనంతరం ప్రధాని మోడీ దిష్టి బొమ్మ దహనం చేశారు. ఈ కార్యక్రమంలో టిపిసిసి ప్రతినిధులు మేకల శివారెడ్డి, ఎం.డి.తౌఫిక్, పిసిసి కార్యదర్శి పసుల ప్రభాకర్‌రెడ్డి, కంది ఆగిరెడ్డి, కృష్ణారెడ్డి, బోరంపేట కృష్ణ, తవిడబోయిన గిరిబాబు, తెల్కల మోహన్‌రెడ్డి, గడ్డం లక్ష్మారెడ్డి, శేఖర్‌గౌడ్, సుర్వి మురళీగౌడ్, లుకాస్, మంచాల రఘు, ప్యాట మురళీ, ఆకిటి ఆగంరెడ్డి, డివిజన్ అధ్యక్షులు బాకారం లక్ష్మన్, కొంపల్లి బాలరాజు, పి.ప్రకాష్‌రెడ్డి, ఎం.డి. రఫీక్, యూత్ అధ్యక్షుడు అకారపు అరుణ్, లింగంపల్లి రామకృష్ణ, అమరేశ్వరి, బాలయ్య, అనిల్, శ్రీకాంత్, బాల మణి, సంధ్యారాణి, ప్రశాంత్‌రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

గ్యాస్ ధరల పెంపుకు నిరసనగా బిఆర్ఎస్ ధర్నా

ధర్నా చేస్తున్న యాకుత్‌పుర టిఆర్ఎస్ ఇంఛార్జి సుందర్‌రెడ్డి

సైదాబాద్, మార్చి 3 ప్రభాతవార్త: గ్యాస్ సిలిండర్ ధరను అడ్డగోలుగా పెంచుతున్న కేంద్ర ప్రభుత్వం పేద ప్రజలపై మోయలేని భారాన్ని మోపుతుందని యాకుత్‌పుర నియోజకవర్గం బిఆర్ఎస్ ఇంఛార్జి సామ సుందర్‌రెడ్డి అన్నారు. బిఆర్ఎస్ ఆధ్వర్యంలో ఐఎస్ సదన్ చౌరస్తాలో నిర్వహించిన ధర్నాకు ఆయన ముఖ్యఅతిథిగా హాజరై సుందర్‌రెడ్డి మాట్లాడుతూ ఆయిల్ కంపెనీలకు లక్షల కోట్ల సబ్సీడీలు ఇస్తూ ఆడబిడ్డలపైమాత్రం మోయలేదని ఆర్థికభారాన్ని మోపుతున్న కేంద్రం నియంతలా వ్యవహరిస్తుందని ఆయన విమర్శించారు. బిజెపి పాలనలో పేదలకు ఒరిగిందేమి లేదన్నారు. రాబోయే రోజుల్లో బిఆర్ఎస్ పార్టీ దేశ వ్యాప్తంగా విస్తరించి కెసిఆర్ ప్రధానమంత్రి అయి ప్రజల కష్టాలను తీరుస్తారని ఆయన ధీమా వ్యక్తం చేశారు. ఈ కార్యక్రమంలో బిఆర్ఎస్ నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

విద్యార్థులు ఉన్నత స్థాయికి ఎదగాలి : బన్నాల ప్రవీణ్

జోషి విద్యానికేతన్‌లో జరిగిన కార్యక్రమంలో పాల్గొన్న ప్రవీణ్

ఉప్పల్, మార్చి 3 ప్రభాతవార్త : విద్యార్థులు ఉన్నత స్థాయికి రాణించేందుకు ఉపాధ్యాయులు చేసిన కృషి మరువలేనిదని బిఆర్ఎస్ పార్టీ సీనియర్ నేత బన్నాల ప్రవీణ్ ముదిరాజ్ పేర్కొన్నారు. ఈ మేరకు శుక్రవారం ఉప్పల్ బ్యాంక్ కాలనీలో జోషి విద్యానికేతన్ వార్షికోత్సవంలో ఆయన ముఖ్య అతిథిగా పాల్గొని ప్రసంగించారు. జోషి విద్యానికేతన్‌లో విద్యార్థుల చదువు విషయంలో ఉపాధ్యాయులు చేస్తున్న కృషి అభినందనీయమన్నారు. పిల్లలకు ఉన్నత ఉద్యోగాల కల్పనకు మంత్రి కేటిఆర్ ఎంతో కృషి చేస్తున్నారన్నారు పాఠశాల కరస్పాడెంట్ జగదీష్ జోషి మాట్లాడుతూ స్వయంకృషితో జోషి విద్యానికేతన్ స్కూల్ అభివృద్ధి చేశామని తెలిపారు. ఈ సందర్భంగా విద్యార్థులకు బహుమతులు అందజేశారు. కార్యక్రమంలో విద్యార్థులు, ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

కేంద్ర ప్రభుత్వం పెంచిన గ్యాస్ ధరలను వెంటనే తగ్గించాలి

సిలిండర్ ఎత్తుకుని నిరసన తెలుపుతున్న కృష్ణారెడ్డి

హయత్‌నగర్, మార్చి 3 ప్రభాతవార్త: కేంద్రం వంటగ్యాస్ ధరలనుపెంచి పేదల నడ్డీ విరుస్తోందని బీఆర్ఎస్ పార్టీ పెద్ద అంబర్‌పేట మున్సిపాలిటీ కమిటీ అధ్యక్షుడు సిద్ధంకి కృష్ణారెడ్డి మండిపడ్డారు. వంటగ్యాస్ ధరల పెంపును నిరసిస్తూ శుక్రవారం పెద్దఅంబర్‌పేటలో జాతీయ రహదారిపై అంబేడ్కర్ చౌరస్తాలో బీఆర్ఎస్ నాయకులు నిరసన ప్రదర్శన నిర్వహించి కేంద్ర ప్రభుత్వ దిష్టిబొమ్మను దహనం చేశారు. ఈ సందర్భంగా కృష్ణారెడ్డి మాట్లాడుతూ కేంద్రంలో బీజేపీ ప్రభుత్వం అధికారంలోకి వచ్చినపుడు వంటగ్యాస్ ధరలు 400రూపాయలు ఉండగా ప్రస్తుతం 1150కి పైగా దాటిందన్నారు. కరోనా కారణంగా ఉపాధి కోల్పోయిన పేద, మధ్య తరగతి ప్రజలకు ప్రస్తుత గ్యాస్ ధరల పెంపు పెనుభారంగా మారుతోందన్నారు. వెంటనే పెంచిన వంట గ్యాస్ ధరలను తగ్గించాలని డిమాండ్ చేశారు. కార్యక్రమంలో పార్టీ మున్సిపాలిటీ కమిటీ ప్రధాన కార్యదర్శి పాశం దామోదర్, పలువురు కౌన్సిలర్లు, నాయకులు పాల్గొన్నారు.

కంటి వెలుగు ప్రజలకు వెలుగు : భేతి

కంటి వెలుగు సెంటర్‌లో సమస్యలను తెలుసుకుంటున్న ఎమ్మెల్యే భేతి, కార్పొరేటర్ శాంతి సాయిజన్ శేఖర్

నాచారం, మార్చి 3 ప్రభాతవార్త: కంటి వెలుగు ఎంతో మంది పేదలకు వెలుగు నింపుతుందని ఉప్పల్ ఎమ్మెల్యే భేతి సుభాష్ రెడ్డి పేర్కొన్నారు. నాచారంలోని హెచ్ఎంటీనగర్ బిల్డింగ్‌లో నూతనంగా ఏర్పాటు చేసిన కంటి వెలుగు సెంటర్‌ను స్థానిక ఎమ్మెల్యే బేతి, కార్పొరేటర్ శాంతిశేఖర్‌తో కలిసి ప్రారంభించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ప్రభుత్వం తీసుకువచ్చిన కంటి వెలుగుతో ఎంతో మంది కంటి సమస్యలను పరిష్కారమవ్వడం జరిగిందన్నారు. ఈ కార్యక్రమంలో హెచ్ఎంటీనగర్ వెల్ఫేర్ అసోసియేషన్ అధ్యక్షులు సుభాస్కర్‌రావు, కోటేశ్వర్‌రావు, జనార్ధన్‌రావు, కిరణ్, యాదిరెడ్డి, నరసింహ్మ, మేకల ముత్యంరెడ్డి, సుగుణాకర్‌రావు, కట్ట బుచ్చన్నగౌడ్ తదితరులు పాల్గొన్నారు.

మీర్‌పేట్‌లో కంటి వెలుగు కార్యక్రమం

సరూర్‌నగర్, మార్చి 3 ప్రభాతవార్త: మీర్‌పేట్ మున్సిపల్ కార్పొరేషన్‌లోని 12వ డివిజన్‌లో స్థానిక కార్పొరేటర్ ఇంద్రావత్ రవి నాయక్ ఆధ్వర్యంలో కంటి వెలుగు కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా ముఖ్య అతిథులుగా హాజరైన మేయర్ ముడావత్ దుర్గ దీప్‌లాల్ చౌహాన్, డిప్యూటీ మేయర్ తీగల విక్రంరెడ్డిలు హాజరై ప్రారంభించారు. ఈ కార్యక్రమంలో కమీషనర్ చిట్టి నాగేశ్వర్‌రావు, బిఆర్ఎస్ ఫ్లోర్ లీడర్ అర్కల భూపాల్‌రెడ్డి, పల్లె జంగయ్యగౌడ్, దిండు భూపేష్‌గౌడ్, జఠావత్ శ్రీనివాస్ నాయక్, హాము నాయక్, సిద్దాల పెద్ద బీరప్ప, పి.జోజి, రాజ్‌కుమార్ తదితరులు పాల్గొన్నారు.

అన్ని వర్గాల సంక్షేమానికి కాంగ్రెస్ పార్టీ కృషి : చెకొలేకార్

మలక్‌పేట, మార్చి 3 ప్రభాతవార్త : అన్ని వర్గాల సంక్షేమానికి కాంగ్రెస్ పార్టీ కృషి చేస్తుందని టిపిసిసి ప్రధాన కార్యదర్శి చెకొలేకార్ శ్రీనివాస్ పేర్కొన్నారు. ఖైరతాబాద్ డిసిసి అధ్యక్షుడు రోహిన్‌రెడ్డితో కలిసి ఆయన సోమాజీగూడ, బిఎస్ మక్తా తదితర ప్రాంతాల్లో జోడో యాత్ర కార్యక్రమాన్ని నిర్వహించారు. అదేవిధంగా పెంచిన గ్యాస్ ధరలను నిరసిస్తూ కేంద్ర ప్రభుత్వానికి వ్యతిరేకంగా ఆందోళన కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ పెంచిన గ్యాస్ వెంటనే తగ్గించాలని డిమాండ్ చేశారు. రానున్న రోజుల్లో కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలకు ప్రజలు సరైన బుద్ధి చెబుతారని అన్నారు.

విద్యార్థుల సమస్యలపై ప్రభుత్వం ఆలోచించదా : శ్రీవాణి

ఎల్.బి.నగర్, మార్చి 3 ప్రభాతవార్త : ప్రబుత్వ విద్యాసంస్థలలో విద్యార్థులు ఎదుర్కొంటున్న సమస్యలపై ప్రబుత్వం ఆలోచించదా అని సరూర్‌నగర్ డివిజన్ కార్పొరేటర్ ఆకుల శ్రీవాణిఅంజన్‌కుమార్ ప్రశ్నించారు. మొద్దు నిద్రని వదిలేసి ఇకనైనా తెలంగాణ ప్రబుత్వం తక్షణమే తెలంగాణ వ్యాప్తంగా అన్నికళాశాలలో విద్యార్థులకు మౌలిక వసతులు కల్పించాలని డిమాండ్ చేశారు. ప్రబుత్వ కళాశాలలో 700మంది విద్యార్థులు ఒకే టాయిలెట్ వినియోగించడంపై మణిదీప్ హైకోర్టులో పిల్ వేయడంతో హైకోర్టు స్పందించి సిఎస్ విద్యాశాఖ సెక్రటరీ అయ్యర్ ఎడ్యుకేషన్ కమిషనర్‌కి హైకోర్టు నోటీసులు జారీచేసిందని తెలిపారు. నాలుగు నెలల క్రితం ప్రబుత్వ కళాశాలలో మరుగుదొడ్లు నియమించేందుకు తాను ముందుకు వస్తే అనుమతించకపోవడం సరైన పద్ధతి కాదన్నారు.

కంటి వెలుగును ఉపయోగించుకోవాలి: డిప్యూటీ మేయర్ ఇబ్రాం శేఖర్

సరూర్‌నగర్, మార్చి 3 ప్రభాతవార్త: కంటి వెలుగు కార్యక్రమాన్ని సద్వినియోగం చేసుకోవాలని బడంగ్‌పేట్ మున్సిపల్ కార్పొరేషన్ డిప్యూటీ మేయర్ ఇబ్రాం శేఖర్ పిలుపునిచ్చారు. శుక్రవారం 23వ డివిజన్‌లోని ఎస్‌బిఆర్ ఎన్‌క్లేవ్‌లో ఏర్పాటు చేసిన కంటి వెలుగు కార్యక్రమానికి ఆమన ముఖ్య అతిథిగా హాజరై కార్పొరేటర్ రాళ్ళగూడెం సంతోష శ్రీనివాస్‌రెడ్డి తదితరులతో కలిసి ప్రారంభించారు. అనంతరం ఆయన మాట్లాడుతూ కంటి వెలుగు కార్యక్రమాన్ని ఉపయోగించుకొనేలా ప్రజాప్రతినిధులు, నాయకులు కృషి చేయాలని సూచించారు. కార్యక్రమంలో కందికంటి నవీన్‌గౌడ్, జనార్ధన్, వెంకటేవ్, కిరణ్, వెంకట్ తదితరులు పాల్గొన్నారు.

ఎల్‌బినగర్ ఫ్లైఓవర్‌ను మేమే ప్రారంభిస్తాం: కాంగ్రెస్

ఫ్లైఓవర్‌పై కార్పొరేటర్ దర్పల్లి రాజశేఖర్‌రెడ్డి

సైదాబాద్, మార్చి 3 ప్రభాతవార్త: నిర్మాణం పూర్తయిన ఎల్‌బి నగర్ ఫ్లై ఓవర్‌ను మంగళవారం ప్రజలు, కాంగ్రెస్ పార్టీ కార్యకర్తలతో తామే ప్రారంభిస్తామని లింగోజిగూడ కార్పొరేటర్ దర్పల్లి రాజశేఖర్‌రెడ్డి అన్నారు. ఫ్లైఓవర్ నిర్మాణం పూర్తయినప్పటికీ ఎన్నికల కోడ్ ఉందని చెప్పి ప్రారంభం చేయకపోవడం సరికాదన్నారు. ప్రజల ట్రాఫిక్ ఇబ్బందులను దృష్టిలో పెట్టుకుని ఫ్లైఓవర్‌పైకి వెంటనే వాహనాలను అనుమతించాలని, ప్రారంభోత్సవాన్ని ఎన్నికల కోడ్ అనంతరం మంత్రులను పిలిచి చేసుకోవాలని ఆయన అన్నారు. అభివృద్ధి ఆగవద్దని కాలనీవాసులతో శంకుస్థాపనలు చేయిస్తూ ఫ్లైఓవర్‌ను మాత్రం ఎందుకు ఆపుతున్నారని దర్పల్లి ప్రశ్నించారు. పది కిలోమీటర్ల పివి నర్సింహారావు ఎక్స్‌ప్రెస్ ఫ్లైఓవర్‌ను కాంగ్రెస్ ప్రభుత్వం కేవలం రెండేళ్లలో పూర్తి చేస్తే, ఎల్‌బినగర్ ఫ్లైఓవర్‌ను పూర్తి చేయడానికి బిఆర్ఎస్‌కు పదేళ్లు పట్టిందన్నారు. ఈ కార్యక్రమంలో జక్కిడి ప్రభాకర్‌రెడ్డి, మల్లారపు శ్రీనివాస్, సత్యనారాయణ, శ్రీధర్‌గౌడ్, రాజేశ్వరి తదితరులు పాల్గొన్నారు.

పెంచిన గ్యాస్ ధరలను వెంటనే తగ్గించాలి : ఎమ్మెల్యే మైనంపల్లి

ధర్నా కార్యక్రమంలో పాల్గొన్న ఎమ్మెల్యే మైనంపల్లి తదితరులు

మల్కాజిగిరి, మార్చి 3 ప్రభాతవార్త : ఎమ్మెల్యే మైనంపల్లి హనుమంతరావు ఆధ్వర్యంలో కేంద్ర ప్రభుత్వం పెంచిన గ్యాస్ ధరలపై నిరసనగా మల్కాజిగిరి చౌరస్తాలో బిఆర్ఎస్ పార్టీ ధర్నా కార్యక్రమం చేపట్టింది. ఈ సందర్భంగా కట్టెల పోయిపై వంటవార్పు నిర్వహించారు. అనంతరం ఎమ్మెల్యే మాట్లాడుతూ పెంచిన గ్యాస్ ధరలను వెంటనే తగ్గించాలని, సామాన్యప్రజలు తీవ్రఇబ్బందులకు గురవుతున్నారని సూచించారు. ఈ కార్యక్రమంలో కార్పొరేటర్లు ప్రేమ్‌కుమార్, సునీత రామూయాదవ్, మీనా ఉపేందర్‌రెడ్డి, సబితా కిషోర్, మాజీ జగదీష్‌గౌడ్, మల్కాజ్‌గిరి సర్కిల్ అధ్యక్షుడు పిట్ల శ్రీనివాస్, సతిష్‌కుమార్, రామూయాదవ్, ఉపేందర్ రెడ్డి, ఎస్ఆర్ ప్రసాద్ తదితరులు పాల్గొన్నారు.

సమస్యలను అధిగమిస్తాం : ఎమ్మెల్యే

సమావేశంలో మాట్లాడుతున్న ఎమ్మెల్యే సుధీర్‌రెడ్డి

ఎల్.బి.నగర్, మార్చి 3 ప్రభాతవార్త : ప్రజలకు ఇబ్బందులు కలవకుండా వాటిని పరిష్కరించే విధంగా చర్యలు చేపడతామని ఎల్బీనగర్ ఎమ్మెల్యే దేవిరెడ్డి సుధీర్‌రెడ్డి పేర్కొన్నారు. కంటి వెలుగు కార్యక్రమానికి సంబంధించి అధికారులతో ఎమ్మెల్యే సమావేశం నిర్వహించారు. 18 సంవత్సరాలలోపు వారికి కంటివెలుగు వర్తించడంలేదని పలువురు ఎమ్మెల్యే దృష్టికి తీసుకువచ్చారు. ఎమ్మెల్సీ ఎన్నికల కోడ్ అనంతరం అధికారులతో మాట్లాడి వారికి అవకాశం కల్పిస్తామని తెలిపారు. కంటివెలుగు కేంద్రాలు ప్రజలకి అందుబాటులో ఉండే విధంగా ఏర్పాటు చేస్తామన్నారు. ఎల్బీనగర్ నియోజకవర్గ పరిధిలోని 15సెంటర్లలో సుమారు 80వేల మంది పేరు నమోదు చేసుకోగా 51,493 మంది కంటివెలుగు పరీక్షలు జరిగాయన్నారు. 10,307 మందికి కంటి అద్దాలు ఇవ్వడం జరిగిందని తెలిపారు. 3,010 మందికి కంటి ఆపరేషన్ కోసం సూచన చేయడం జరిగిందన్నారు. ఈ సమావేశంలో కమ్యూనిటీ ఆర్గనైజర్ కృష్ణవేణి, కంటివెలుగు ప్రాజెక్ట్ అధికారులు విక్రాంత్‌రెడ్డి, బలరాం అధికారులు పాల్గొన్నారు.

జవహర్‌నగర్ పోలీస్ స్టేషన్ పరిధిలో దారుణ హత్య..

జవహర్‌నగర్, మార్చి 3 ప్రభాతవార్త: జవహర్‌నగర్ పోలీస్ స్టేషన్ పరిధిలోని కౌకూర్ భరత్‌నగర్‌లో దారుణం జరిగింది. గుర్తు తెలియని వ్యక్తులు ఓ వ్యక్తిని కిరాతకంగా కొట్టి, కాల్చి చంపారు. స్థానికులు తెలిపిన వివరాల ప్రకారం అలాఖాన్ (37) అనే వ్యక్తిని అర్ధరాత్రి గుర్తుతెలియని వ్యక్తులు దారు ణంగాకొట్టి, కాల్చి చంపినట్లు తెలపడంతో పోలీసులు సంఘ టన స్థలానికి చేరుకొని కేసు నమోదు చేసుకొని దర్యాప్తు జరుపుతున్నారు. నిందితులను ఎలాగైన పట్టుకుంటామని డీసిపి జానకి, వెంకట్‌రెడ్డిలు పేర్కొన్నారు.

ప్రజలు కాంగ్రెస్ వైపు చూస్తున్నారు: యెల్మేటి అమరేందర్‌రెడ్డి

పార్టీలో చేరిన వారికి కండువాలు వేసిన యెల్మేటి

సరూర్‌నగర్, మార్చి 3 ప్రభాతవార్త: బిఆర్ఎస్, బిజెపిల పాలన పట్ల విసిగిన ప్రజలు కాంగ్రెస్ వైపు చూస్తున్నారని టిపిసిసి కార్యదర్శి యెల్మేటి అమరేందర్‌రెడ్డి అన్నారు. జల్‌పల్లి మున్సిపాలిటీకి చెందిన పలువురు బిఆర్ఎస్, ఎంఐఎం నాయకులు, కార్యకర్తలు గురువారం అమరేందర్‌రెడ్డి ఆధ్వర్యంలో కాంగ్రెస్‌లో చేరారు. ఈ సందర్భంగా మల్లాపూర్‌లోని వైఎఆర్ గార్డెన్స్‌లో జరిగిన కార్యక్రమంలో ఆయన పార్టీలో చేరిన సుల్తాన్ మూర్జానన్, అబు బిన్‌అలీ, ఖలీల్, సయ్యద్‌ఖాజా, సలీం తదితరులకు కండువాలు వేసి ఆహ్వానించారు. అనంతరం ఆయన మాట్లాడుతూ వచ్చే ఎన్నికల్లో కాంగ్రెస్ అధికారంలోకి వస్తుందనీ ప్రజలే కాంగ్రెస్‌కు పట్టం కడుతారని అన్నారు. ఈ కార్యక్రమంలో పార్టీ నాయకులు అహ్మద్‌బామ్, వంగేటి మధుసూదన్‌రెడ్డి, ఉమేష్, ఆంజనేయులు, సాయిగౌడ్ తదితరులు పాల్గొన్నారు.

పేదల గుండెల్లో కుంపటి రాజేసిన మోడీ ప్రభుత్వం: మంత్రి సబితారెడ్డి

కట్టెల పొయ్యి వెలిగించి నిరసన వ్యక్తం చేస్తున్న మంత్రి సబిత

సరూర్‌నగర్, మార్చి 3 ప్రభాతవార్త: వంట గ్యాస్ ధరలను పెంచిన కేంద్రంలోని మోడీ ప్రభుత్వం నిరుపేద కుటుంబాల గుండెల్లో కుంపటి రాజేసిందని రాష్ట్ర విద్యాశాఖ మంత్రి సబితా ఇంద్రారెడ్డి అన్నారు. వంట గ్యాస్ ధరల పెంపును నిరసిస్తూ బడంగ్‌పేట్ కార్పొరేషన్ బిఆర్ఎస్ అధ్యక్షుడు రామిడి రాంరెడ్డి ఆధ్వర్యంలో అల్మాస్‌గూడ గ్రామ కూడలి నుండి బడంగ్‌పేట్ అంబేద్కర్ విగ్రహం వరకు భారీ ర్యాలీని నిర్వహించారు. ఈ సందర్భంగా మంత్రి బిఆర్ఎస్ శ్రేణులతో కలిసి పాదయాత్రలు చేసి ప్ల కార్డులతో మోడీ సర్కార్‌కు నిరసన వ్యక్తం చేశారు. అనంతరం బడంగ్‌పేట్‌లో జరిగిన బహిరంగ సభలో ఆమె మాట్లాడుతూ గ్యాస్ ధరలను పెంచిన మోడీ ప్రభుత్వం పతనం కాక తప్పదని తెలిపారు.

నడి రోడ్డుపై కట్టెల పొయ్యి.. కాఫీ చేసిన మంత్రి

కాగా నిరసనలో భాగంగా అల్మాస్‌గూడలో మంత్రి సబితా రెడ్డి నడి రోడ్డుపై కట్టెల పొయ్యి వెలిగించి కాఫీ చేశారు. అనంతరం కాఫీని ఆందోళన కార్యక్రమానికి హాజరైన వారికి పంపిణీ చేశారు. ఈ నిరసన కార్యక్రమంలో బిఆర్ఎస్ కార్పొరేటర్లు, నాయకులు, కార్యకర్తలు, మాజీ కౌన్సిలర్లు, మాజీ ప్రజాప్రతినిధులు, పెద్ద సంఖ్యలో మహిళలు పాల్గొన్నారు.

అన్ని వర్గాల సంక్షేమానికి కెసిఆర్ కృషి

హోంమంత్రిని సన్మానిస్తున్న అనితానాయక్, భూమేష్ తదితరులు

మలక్‌పేట,మార్చి 3 ప్రభాతవార్త: సిఎం కెసిఆర్ అన్ని వర్గాల సంక్షేమానికి కృషిచేస్తున్నారని హోంమంత్రి మహమూద్ అలీ పేర్కొన్నారు. నగర వ్యవసాయ మార్కెట్ కమిటీ చైర్‌పర్సన్ అనితానాయక్, వైస్ ఛైర్మన్ భూమేష్‌ల ఆధ్వర్యంలో నిర్వహించిన కార్యక్రమంలో హోంమంత్రి, మలక్‌పేట నియోజకవర్గ బిఆర్ఎస్ ఇంఛార్జి ఆజం అలీలకు పుష్పగుచ్చాలను అందజేసి ఘనంగా సన్మానించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ రైతుల అభ్యున్నతికోసం పలు సంక్షేమ పథకాలను ప్రవేశపెట్టిన ఘనత సిఎం కెసిఆర్‌కు దక్కుతుందన్నారు. రైతులకు అందుబాటులో ఉండి వారి సంక్షేమంకోసం పాలకవర్గం కృషి చేయాలన్నారు. కార్యక్రమంలో డైరెక్టర్లు అభిషేకం, ఎజాస్, నరేష్, లలిత, ప్రవీణ్‌కుమార్, సల్మాన్, యాదగిరి, రాముయాదవ్ తదితరులు పాల్గొన్నారు.

వాసవి క్లబ్ ఆధ్వర్యంలో నిరుపేద వైద్య ఖర్చులకోసం ఆర్థిక సహాయం

రమణమ్మకు ఆర్థిక సహాయాన్ని అందజేస్తున్న వాసవి క్లబ్ సభ్యులు

వనస్థలిపురం, మార్చి 3 ప్రభాతవార్త : వాసవి క్లబ్ వనస్థలిపురం అధ్వర్యంలో ప్రభుత్వ ఏరియా ఆసుపత్రిలో వాసవి క్లబ్ వారి మినరల్ ప్లాంట్ వద్ద రీజియన్ ఛైర్మన్ అత్తులూరి మల్లికార్జునరావు సందర్శించి పేద వ్యక్తి వుప్పల రమణమ్మకు వైద్య ఖర్చుల నిమిత్తం క్లబ్ సభ్యుల సహకారంతో 21,500 రూపాయలు అందజేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఇలాంటి సేవా కార్యక్రమాలు చేయడంతో పాటు నెలవారి పెన్షన్‌లో భాగంగా 7 గురు పేద వారికి ఒక్కొక్కరికి 200/- అందించడంతోపాటు ఆసుపత్రికి వచ్చిన రోగులకు అన్నదానం చేయడం జరుగుతుందని సంతోషం వెలిబుచ్చారు. ఈ కార్యక్రమంలో అధ్యక్షులు మద్ది శివనాగేశ్వరావు, సెక్రటరీ స్వామి అచ్చుతరావు, సభ్యులు కుమారస్వామి, గుద్దేటి నర్సింహులు, కొత్తమాసు రమేష్, బాదం జగదీష్, వై.వి.సుదర్శన్‌రావు తదితరులు పాల్గొన్నారు.

సభ్యత్వాలు విస్తృతం చేయాలి

సీనియర్ సిటిజన్స్ త్రైమాసిక పత్రికను ఆవిష్కరిస్తున్న నేతలు శ్రీనివాస్‌రెడ్డి, సత్యనారాయణ, వెంకటయ్య తదితరులు

ఉప్పల్, మార్చి 3 ప్రభాతవార్త : తెలంగాణ ఆల్ సీనియర్ సిటిజన్స్ అసోసియేషన్ మేడ్చల్ జిల్లా శాఖ ఆధ్వర్యంలో శుక్రవారం ఉప్పల్ సూర్యనగర్‌లో జిల్లా కార్యవర్గ సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా జరిగిన కార్యక్రమంలో జిల్లా అధ్యక్షుడు కంచాలపల్లి శ్రీనివాస్‌రెడ్డి, పాలచెర్ల సత్యనారాయణచౌదరి, కోశాధికారి ముత్యంరెడ్డి మాట్లాడుతూ జిల్లాలో సభ్యత్వాన్ని విస్తృత్తం చేయాలని సూచించారు. నూతన శాఖలను ఏర్పాటు చేయాలని సూచించారు. ఈ సమావేశంలో టిఎఎస్‌సిఏ ప్రచురిస్తున్న త్రైమాసిక పత్రికలను సీనియర్ సిటిజన్స్ పిలుపుమేరకు రాష్ట్ర ఇంచార్జీ అధ్యక్షుడు పానుగంటి ప్రతాప్‌రెడ్డి సమక్షంలో టాస్కా సభ్యులు సహకారంతో అవిష్కరించారు. ఈ కార్యక్రమంలో టాస్కా కార్యదర్శి ఆర్. నర్సయ్య, ఉపాధ్యక్షులు డా.మొగిలి గౌడ్, సంపాదకవర్గ సభ్యులు ఎం.ప్రకాష్‌రావు, ఎస్.వెంకటయ్యగౌడ్, పిఎస్. ఎన్.చౌదరి, ఎ.సత్యనారాయణ, జిల్లా అధ్యక్షుడు కె.మధుసూధన్‌రావు తదితరులు పాల్గొన్నారు.

వీధి కుక్కల పట్ల అప్రమత్తంగా ఉండాలి

సరూర్‌నగర్, మార్చి 3 ప్రభాతవార్త: వీధికుక్కల పట్ల విద్యార్థులు అప్రమత్తంగా ఉండాలని బడంగ్‌పేట్ కార్పొరేషన్ 6వ డివిజన్ కార్పొరేటర్ దడిగ శంకర్ సూచించారు. గుర్రంగూడలో కార్పొరేషన్ సానిటరీ ఇన్స్‌పెక్టర్ వి.యాదగిరి ఆధ్వర్యంలో స్థానిక ప్రభుత్వ పాఠశాలలో ఏర్పాటు చేసిన అవగాహన సదస్సుకు ఆయన హాజరయ్యారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ వీధి కుక్కల పట్ల తీసుకోవాల్సిన జాగ్రత్తలను వివరించారు. ఈ కార్యక్రమంలో పాఠశాల ఉపాధ్యాయులు, విద్యార్థులు, పారిశుధ్య సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

నెలాఖరులోగా 100 శాతం ఆస్థి పన్ను వసూలు చేయాలి: కమిషనర్